# మహిళలపై లైంగిక వేధింపుల నివారణ కొరకే పోష్ చట్టం

## మునిసిపల్ కమీషనర్ రమణారెడ్డి




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ :పులివెందుల పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది కి మంగళవారం పని చేసే చోట మహిళల పట్ల లైంగిక వేధింపుల నివారణ (పోష్ ) చట్టం-2013 పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన మునిసిపల్ కమీషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థ లలో ప్రతి రంగంలోను, ప్రతి కార్యాలయంలోను పురుషుల తో పాటు స్త్రీ లు కూడా సమానంగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఒకే కార్యాలయంలో గాని పని చేసే స్థావరంలో గాని ఎక్కడైనా సరే

4 లో


17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
24 బుధవారం, జులై 2024 పేజీలు: 08


## అగ్ని ప్రమాదాన్ని పరిశీలించిన స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సిసోడియా



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లె ఆర్డీవో కార్యాలయంలో జరిగిన అగ్ని ప్రమాదాన్ని మంగళవారం స్పెషల్ చీఫ్ సెక్రెటరీ (రెవెన్యూ) సిసోడియా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ట్రాన్స్కో జేయండీ చక్రధర్ బాబు, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, తదితరులు స్పెషల్ సిఎస్ తో పాటు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ (రెవెన్యూ) సిసోడియా మాట్లాడుతూ.... అగ్ని ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై చాలా సీరియస్ గా ఉందని, అగ్ని ప్రమాదానికి గల కారణాలను త్వరితగతిన గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆదివారం అర్ధరాత్రి ఎన్ని గంటలకు అగ్నిప్రమాదం సంభవించింది. ఆ సమయంలో కార్యాలయంలో ఎవరెవరు ఉన్నారు. షార్ట్ సర్క్యూట్ ఎలా జరిగింది. ఇన్వెటర్లు ఎక్కడెక్కడ ఉన్నాయి. సబ్ కలెక్టర్ చాంబర్ ఎక్కడ. వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన 22 (ఎ ) విభాగానికి సంబంధించిన గదిలోని కాలిపోయిన ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం చుట్టు ప్రక్కల, ఆర్డీవో కార్యాలయపు వెలుపలి వైపు చుట్టూ ప్రహరీ గోడను

6లో

## సబ్ కలెక్టరేట్ ఫైళ్ల దగ్ధంలో

# బయటపడుతున్న తిమింగలాలు...

### మంత్రి అండతో అధికారులను అడ్డు పెట్టుకొని కోట్లు భూములు కాజేసిన పెద్దమనిషి..

### విచారణలో వెలుగు చూస్తున్న విస్తుపోయే నిజాలు

### కాలిన ఫైళ్ళతో వాస్తవాలను వెలికి తీసేపనిలో సీఐడి అధికారులు

### రైస్ మిల్ మాధవరెడ్డి, నిమ్మనపల్లి జడ్పీటీసీ భర్త కె.వెంకట్రమణారెడ్డి ఇళ్లలో సోదాలు...

మదనపల్లె క్రైమ్, మేజర్‌న్యూస్ : మదనపల్లె సబ్ కలెక్టరేట్ లో ఆదివారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి పాఠకులకు విదితమే. ప్రమాద ఘటనను పరిశీలించిన ఉన్నత స్థాయి అధికారులు ఇందులో కుట్ర కోణం ఉందని ఇది ప్రమాదం కాదని తేల్చి చెప్పారు. ఆ దిశగా రెవెన్యూ అధికారులు మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండల కేంద్రాల తాసిల్దార్ కార్యాలయాల రికార్డులను పరిశీలిస్తున్నారు. మొదట కాలిన దస్త్రాలు ఏవని తెలిస్తే ఆదిశగా దర్యాప్తు చేపట్టే పనిలో సీఐడి అధికారులు నిమగ్నమయ్యారు. తీగలాగితే కదులుతున్న డొంక అన్నట్లుగా పెద్ద పెద్ద తిమింగళాలు తెరపైకి వస్తున్నాయి. విస్తుపోయే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. గతంలో ఇక్కడ ఆర్డీవోగా పనిచేసిన మురళి అప్పటి జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అత్యంత సన్నిహితుడుగా ముద్ర ఉంది. ఇదే క్రమంలో మదనపల్లెకు చెందిన రైస్ మిల్ మాధవరెడ్డి, నిమ్మనపల్లె జడ్పీటీసీ ప్రమీల భర్త వెంకట్రమణారెడ్డిలు మంత్రి పెద్దిరెడ్డికి బినామీలుగా తెలుస్తోంది. వీరిరువురూ ఐదేళ్ల వైసీపీ పాలనలో వివాదాస్పద భూములు, చుక్కల భూములు, 22 ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములు, చివరకు డికెట్టి వందలకోట్లు విలువైన భూములు దోచుకోవడమే కాకుండా అధికారాన్ని, అధికారులను అడ్డం పెట్టుకొని ప్రభుత్వం నుంచి భూనష్టపరిహారం కింద కోట్లు కొల్లగొట్టినట్లు విచారణలో తేటతెల్లం అవుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో పోలీసులు, రెవిన్యూ అధికారులు ముకుమ్మడిగా తనిఖీలను ముమ్మరం చేశారు. మదనపల్లె లోని వీరి ఇళ్లలో రెవెన్యూ సిబ్బంది రికార్డులను పరిశీలిస్తున్నారు. పటిష్ట పోలీసు బందోబస్తు మ



ధ్య గోప్యంగా రికార్డుల తనిఖీ లను అధికారులు ముమ్మరం చేశారు. వీరికి సహకరించిన పాత ఆర్డీఓలు మురళి, హరిప్రసాద్ లను సైతం రెండు రోజులుగా స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ శ్రీధర్ చేకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడులు విచారిస్తున్నారు. వీరితో పాటు అరోపణలు ఎదొర్కొంటున్న వైసీపీ నేతలు రైస్ మిల్ మాధవరెడ్డి, నిమ్మనపల్లె జడ్పీటీసీ భర్త వెంకట్రమాణారెడ్డిని సబ్ కలెక్టర్ కార్యాలయానికి తీసుకొచ్చి విచారిస్తున్నారు. విచారణలో తవ్వే కొద్దీ వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆక్రమిత భూములు, వివాదాస్పద భూములను వందల ఎకరాల పెద్దిరెడ్డి బినామీలు కొల్లగొట్టినట్లు బయట పడుతున్నాయి. ఈ లెక్క ఎంత అనేది అధికారులకు ఇంతవరకు అంతు పట్టడం లేదు. వివాదాస్పద భూములను కైవసం చేసుకోవడంలో రైస్ మిల్ మాధవరెడ్డి సిద్ద

6లో

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత

### గణేష్ ఉత్సవాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పర్యావరణ సహిత, ఆరోగ్యకర ఆహ్లాదకర వాతావరణంలో వినాయక చవితి, విజయదశమి ఉత్సవాలను జరిగేలా ప్రజల్లో అవగాహన పెంచాలని చేపట్టాలని. జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. జిల్లాలో పర్యావరణ సహితంగా వినాయక చవితి, విజయదశమి ఉత్సవాల నిర్వహణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, పారిశుద్ధ్యంపై. మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులతో జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ మాసంలో జరిగే గణేష్ విత్సవాలు, అలాగే అక్టోబర్ మాసంలో

## 5 సంవత్సరాలపాటు అక్రమాలు దోపిడిలు చేసిన వైసిపి

### రాష్ట్ర ప్రజలు జగన్ రెడ్డిని నమ్మరు

### కడప పార్లమెంటు ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ భాష..



కమలాపురం మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో శాంతి భద్రతలు దెబ్బ తిన్నాయని, హత్యలు పెరిగిపోతున్నాయని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు వుందని కడప పార్లమెంటు ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ ఖాదర్ భాష, మండల టిడిపి అధ్యక్షుడు రాఘవరెడ్డి తెలిపారు, సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోంచి దిగిపోగానే ప్రజలపై ప్రేమ పుట్టుకొచ్చిందని గడిచిన 5 సవంత్సరాల కాలములో బడుగు బలహీన వర్గాల ప్రజలను చంపి డోర్ డెలివరీ చేసిన, గత ప్రభుత్వం జరిగిన అన్యాయాలు అక్రమాలు దోపిడీలు దౌర్జన్యాలు సహజ వనరులను దోచేసిన చూసి చూడనట్టు వదిలేసి ఇప్పుడు ప్రజలు అధికారంలో నుండి దింపేసాక, ఇవన్నీ గుర్తుకొచ్చాయా అన్నారు,

8లో

# డీలర్లతో సమీక్షా సమావేశం



బద్వేల్ మేజర్ న్యూస్: 23.7.24 తేదిన (మంగళ వారం) బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం, బద్వేల్ మండలములలోని ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు డీలర్లుతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. లైసెన్సు గడువు, స్టాక్ రిజిస్టర్ నిల్వలు, గోడౌన్స్ నిల్వలు, రసీదు బుక్స్, ఇన్వాయిన్స్, వేబిల్స్, ఫార్మ్ఓలు మొదలైనవి క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. చట్టబద్ధ వ్యాపారం చేయాలని, ధరల, స్టాక్ బోర్డు పట్టికలో వివరాలు రాయాలని, రైతులకు కొన్న మొత్తానికి రసీదులు ఇవ్వాలని ఆదేశించడం జరిగింది. నాణ్యమైన ఉత్పత్తులు మాత్రమే కొనుగోలు చేయాలని తెలియ జేయడం జరిగింది. గడువు ముగిసిన ఉత్పాదకాలు ఎట్టి పరిస్థితిలో అమ్మ రాదు. బిల్స్‌లో రైతుల పూర్తి చిరునామా, మొబైల్ నెంబర్ సేకరించాలి. రైతుల సంతకాలతో కూడిన బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలి. ఎరువుల అమ్మకాలలో బయోమెట్రిక్ తప్పనిసరి. బద్వేల్‌లోని నాణ్యత పరీక్ష కేంద్రంకు విత్తన, ఎరువుల నమూనాలు (ట్రేడ్ శాంపిల్స్) తప్పని సరిగా సమర్పించాలి. క్రమం తప్పని రిజిష్టర్ నిర్వహణ ఉండాలి. పక్ష స్థాయి స్టాక్‌రిపోర్ట్స్ ఈ కార్యాలయానికి సమర్పించాలి ఆదేశించారు. రిజిస్టర్‌ను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. సమావేశంలో బి. మాధురి, ల్యాబ్ వ్యవసాయాధికారినీ, కార్యాలయ సిబ్బంది గైబువల్లి, చంద్రకళ పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న 4 ట్రాక్టర్లు సీజ్



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక పాపాగ్నీ నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 4 ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు వేంపల్లె సీఐ చాంద్ బాషా వెల్లడించారు. మంగళవారం రాబడిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి అక్రమం గా ఇసుక తరలిస్తున్న 4 ట్రాక్టర్లను గుర్తించామని, వెంటనే స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. పట్టుబడిన ట్రాక్టర్లు సీజ్ చేసి ఎస్ఈబి అధికారులకు అప్పగించారన్నారు. గత 10 రోజుల క్రితం తహసీల్దార్ సమక్షంలో ఇసుకపై ట్రాక్టర్ల యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చామని తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ చాంద్ బాషా హెచ్చరించారు.

# వైసీపీ ప్రభుత్వంలోనే హత్యలు, భూ కబ్జాలు

## టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్



చెన్నూరు మేజర్ న్యూస్: వైసీపీ ప్రభుత్వంలోనే హత్యా రాజకీయాలు, అక్రమ ఇసుక, ఖనిజా సంపద, భూ దందాలు, భూకబ్జాలు జరిగాయని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన మీద విసికి వేసారి చంద్రబాబునాయుడు నాయకత్వం కావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకున్నారని దాని ఫలితమే ఎన్నికల్లో 164 సీట్లు ఇచ్చారని ఇక మీదట ప్రజలను మభ్యపెట్టలేరన్నారు. హెూమ్ మినిస్టర్ వివ రణ ప్రకారం ప్రస్తుతం నాలుగు రాజకీయ హత్యలు జరిగితే వాటిలో మూడు వైసీపీ వారు టీడీపీ కార్యకర్తలను హత్య చేశారని తెలిపారు. తెలుగు దేశం ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు నేరాలను,హత్యలు చేసే వారిపైన కఠినంగా ఉండాలని పోలీసులకి అదేశించారని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో టీడీపీ ప్రభుత్వంలో ఎప్పుడు అదుపులో ఉంటాయన్నారు. పోలీసులకు ఉద్యోగం పరంగా స్వేచ్ఛ ఉంటుందన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యల పైన ఛర్చించాల్సింది పోయి ప్లకార్డులతో కాలయాపన తప్ప ప్రయోజనం లేదని రాజకీయ హత్యలమీద ఆధారాలుంటే చుపియ్యాలని జగన్‌మోహన్‌రెడ్డిని కోరారు. గవర్నర్ ప్రసంగంలో వైసీపీ ప్రభుత్వంలో ప్రజావేదిక కూల్చిన దగ్గర నుండి హత్యలు, దాడులు, కబ్జాలు, ఖనిజ సంపద దోపిడీ పైన ప్రసంగించారని యింత కన్నా దౌర్భాగ్యం ఉందాని వైసీపీని ప్రశ్నించారు. చంద్రబాబు అభివృద్ధి సం క్షేమ చేయాలని అన్నారు.యువత వ్యక్తిగత దాడులు హత్యలకు పోయి ప్రాణాలు తీసుకొని కుటుంబానికి అన్యాయం చేయకుండా సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు

## పంచాయతీ కార్యదర్శి గురుమోహన్



పీలేరు పంచాయతీ పరిధిలో జరుగుచున్న అక్రమ ఇంటి నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నామని చిత్తూరు అర్బన్ అభివృద్ధి అథారిటీ వారు ఆమోదించిన లేఅవుట్లను మాత్రమే అనుమతిస్తున్నామని కార్యదర్శి గురు మోహన్ మంగళవారం సాయంత్రం పంచాయతీ కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో తెలిపారు. పట్టణంలో ఇంటి నిర్మాణాలు చేసుకునేవారు తప్పని సరిగా చుడా వారి అనుమతి తీసుకోవాలని ఈ మేరకు ఆ కార్యాలయం నుండి ఉత్తర్వులు వచ్చాయని వాటితోపాటు 68 దరఖాస్తులను అథారిటీ తిరస్కరిం చిందని పట్టణములో అక్రమ నీటి కుళాయి వేసుకున్న వరు అక్రమ ఇంటి నిర్మాణాలు చేస్తున్న వారిపై సర్వే చేయుటకు ఐదు టీములను ఏర్పాటు చేశా మని ఒక్కొక్క టీంలో సహాయం ఇంజినీర్, బిల్ కలెక్టర్, శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శి సభ్యులుగా ఉంటారని ఆయన తెలిపారు. కుక్కల భారీ నుండి ప్రజలను రక్షించుటకు వాటి పట్టివేతకు మంగళవారం నుండి ప్రారంభించామని ఒక కుక్కను పట్టుటకు పాలకవర్గం రూ. 450 ఖరారు చేయగా తాను జోక్యం చేసుకొని ఒక కుక్కకు రూ. 230 ఖరారు చేశానని అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వినాయక విగ్రహాలు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసినవి కాకుండా మట్టితో తయారుచేసిన విగ్రహాలనే వినియోగదారులు కొనుగోలు చేయాలని దీనివల్ల వాతావరణ కాలుష్యంతో పాటు నీటి కాలుష్యం నుండి తమకు తాము కాపాడుకోవచ్చునని పీలేరులో పది సంవత్సరములుగా మూడు ప్రాంతాలలో వినాయక విగ్రహాల తయారీతో పిఓపి తో జరుగుచున్నవిని వాటిని నిలుపుదల చేశామని గురు మోహన్ తెలిపారు.

# రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కరుణాకర్ యాదవ్ నియామకం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కరుణాకర్ యాదవ్‌ను వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ న్యాయమూర్తి, ప్రముఖ హైకోర్టు న్యాయవాది జడా శ్రావణ్ కుమార్ నియమించారు. ప్రజా సమస్యలపై న్యాయస్థానాల ద్వారా పోరాటాలు చేస్తున్నందుకు గుర్తించి పదవిని ఇవ్వడాన్ని ఆనందాన్ని కలిగించిందన్నారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చక పోతే ఈ ప్రభుత్వం పై పోరాటం చేయడానికి సిద్ధమని కరుణాకర్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా అవకాశం ఇచ్చిన జడా శ్రావణ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# డివైఎఫ్ఐ రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయండి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ఈనెల 27, 28, 29, 30 తేదీలలో డివైఎఫ్ఐ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి అని గుర్రం డేవిడ్‌రాజ్ పేర్కొన్నారు.స్థానిక డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్రస్థాయి వాల్ పోస్టర్స్‌ను డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్ రాజ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో నేషనల్ పీజీ కళాశాలలో ఈనెల 27,28, 29,30 తేదీలలో డివైఎఫ్ఐ రాష్ట్రస్థాయి క్లాసులు జరుగు తున్నవి ఈ క్లాసులకు రాష్ట్రంలో ఉన్న 26జిల్లాల నుండి డివైఎఫ్ఐ ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ క్లాసులకు ప్రముఖ విద్యావేత్తలు ఈ క్లాసులు బోధించడం జరుగుతుంది. 30వ తేదీ రాష్ట్ర ప్లీనం నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్లీనం సమావేశంలో రాష్ట్రంలో ఉన్న సమస్యలపై 26 జిల్లాలలో ఉన్న సమస్యలపై ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు యువత కిచ్చిన హామీలపై కడప ఉక్కు కర్మాగారం, నూతన పరిశ్ర మలు ఏర్పాటు చేయాలని స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అనేక అంశాలపైన చర్చించి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. పొద్దుటూరు పట్టణంలోని యువత ఈ రాష్ట్ర స్థాయిక్లాసులో పాల్గొని జయ ప్రదం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రదీప్, ఓబులేసు, సత్య, శ్రీహరి పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్తలతో సుధీర్ రెడ్డి సమావేశం



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలు మనో నిబ్బరంతో ఉండాలని రాబోయే కాలంలో తిరిగి వైసిపి గవర్నమెంట్ వస్తుందని కార్యకర్తలకు తెలియజేశారు. నియోజకవర్గ సమస్యల పైన దృష్టి సారించి అధికారపార్టీ తప్పులను ఎండగట్టాలని కార్యకర్తలకు కోరారు.

# పేద విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలు వరం



వేంపల్లె మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలు వరం లాంటివని ఆర్జియూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విజయ కుమార్, అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ సంద్రలు పేర్కొన్నారు. మంగళవారం ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలోని సెంట్రల్ లైబ్రరీలో రెండో రోజు అడ్మిషన్ల ప్రక్రియ విజయవంతంగా కొనసాగింది. రెండో రోజు దాదాపు 525 మంది విద్యార్థులను అడ్మిషన్ల కోసం పిలవగా.. 432 మంది హాజరై అడ్మిషన్లు పొందారు. వివిధ రకాల ఫైల్స్ సబ్మిట్ తర్వాత దరఖాస్తులను విద్యార్థులు పూర్తి చేశారు. అలాగే అడ్మిషన్ల ప్రక్రియపై ఆర్జియూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విజయ కుమార్ తో పాటు అడ్మిషన్ల ప్రక్రియ కన్వీనర్ ప్రొఫెసర్ అమరేంద్ర పర్యవేక్షించారు. అడ్మిషన్ల కోసం విచ్చేసిన విధ్యార్థులు, వారి వెంట వచ్చిన తల్లిదండ్రులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసిన ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ పరిపాలన అధికారి రవి కుమార్ ను, టీమ్ మొత్తాన్ని వారు అభినందించారు. దీంతో రెండు రోజుల పాటు కొనసాగిన అడ్మిషన్ల ప్రక్రియ పూర్తైనట్లు డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఆర్కేవ్యాలీ క్యాంపస్ అడ్మిషన్ కన్వీనర్ రత్నకుమారి తెలిపారు. మొత్తం 1041 మంది విద్యార్థులకు కాల్ లెటర్స్ పంపగా.. 861 మంది విద్యార్థులు హాజరై అడ్మిషన్లు పొందారని, ఇంకా 180 అడ్మిషన్లు ఖాళీగా ఉన్నట్లు డైరెక్టర్ వెల్లడించారు. మిగిలిన వాటిని వచ్చే ఆగస్టు నెల మొదటి వారంలో రెండో జాబితాను విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రోజర్ బిన్ని, ఇమ్రాన్ షరీఫ్, అనిల్ కుమార్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కోటేశ్వరి, దీప్తి, చంద్రారెడ్డి, రాఘవరెడ్డి, లింగమూర్తి, జ్ఞాన వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



మేజర్ న్యూస్ ఒంటిమిట్ట.23 మండల కేంద్రమైన ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయ ప్రధాన కూడలిలో క్షేత్రస్థాయి అధి కారుల ఆదేశాల మేరకు మంగళ వారం సాయంత్రం సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు పరిరక్షణలో పోలీసు సిబ్బంది ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు పత్రాలు సక్రమంగా లేని, లైసెన్సు లేని వాహన చోదకులకు అపరాధ రుసు ము విధించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ వాహనదారులతో మాట్లాడుతూ రహదారిలో వాహనాలు నడిపేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలని పొంచి ఉన్న ప్రమాదం ఏ విధంగా వస్తుందో ఎవరికి తెలియ దన్నారు. నిర్లక్ష్యం వల్ల, దురదృష్టం వల్ల రహదారుల్లో పలు రకాలుగా ఎన్నో ప్రమాదాలు చూస్తున్నామని ఏమరపాటు ఉండకూడదని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటించాలన్నారు. రహదారుల్లో ప్రమాదాలు సంభ వించినట్లయితే మానవతా దృక్పథంతో తమ వంతుగా సహాయ సహకారాలు అందించి సంబంధిత వైద్యాధికారులకు గాని, పోలీసులకు గాని సమాచారం అందించి ఆపదల్లో ఉన్న వారిని ఆదుకొని ప్రాణాలను నిలబెట్టాల్సిన ఆవశ్య కత ఉందన్నారు. పోయిన మనిషి ప్రాణం మరలా తిరిగి రాదని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరం : ఎస్ఐ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పోరుమామిళ్ల ఎస్ఐ తిమోతి మంగళవారం పోరు మామిళ్ల పట్టణంలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే ప్రాంతాల్ని సందర్శించి, పంచాయతీ కార్మికుల సహాయంతో శుభ్రం చేయించడం జరిగింది. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్ట రీత్యా నేరం అన్నారు. పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు దరికీ ఎవరు కూడా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేయకూడదని అటువంటి వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి



మేజర్ న్యూస్ ఒంటిమిట్ట.23 ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన తోపుడు బండి పండ్ల వ్యాపారి పొన్న. శ్రీనివాసులు(55) మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందినట్లు మృతుని కుటుంబీకులు తెలియజేశారు. కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు మృతుడు శ్రీనివాసులు స్థానిక హైస్కూల్ వద్ద తోపుడు బండి పెట్టుకొని పండ్ల, ఇతర వస్తువుల వ్యాపారం చేయుచు జీవనం సాగించేవాడని యధావిధిగా ఈ రోజు కూడా తినుబండారాల వస్తువులు వేసుకొని బండి తోసుకుంటూ వెళుతున్న క్రమంలో ఒకసారిగా గుండెపోటుకు గురై కుప్ప కూలిపోవడం జరిగిందని విషయం తెలుసుకున్న తాము వైద్య చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొని పోవడంతో అతనికి వైద్యులు పరీక్షలు చేసి మృతి చెందినట్లు తెలియజేయడం జరిగిందని కన్నీరు మున్నీరుగా విలపిస్తూ కుటుంబీకులు తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

# ఉద్యోగస్తులను ఉసూరుమనిపించిన కేంద్ర బడ్జెట్

**ఎస్టియు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ బుదారపు నరేంద్రనాథ్**



పుల్లంపేట, మేజర్ న్యూస్ పాత పన్ను విధానంలో కొనసాగు తున్న మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగులకు ఈరోజు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ఉసూరు మనిపించిందని ఎస్టియు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ బుదారపు నరేంద్రనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పది సంవత్స రాలుగా ఆదాయపు పన్ను మినహాయింపు రెండు న్నర లక్షలకే పరిమితమైందని తెలిపారు. ఒకవైపు ఎనిమిది లక్షల లోపు ఆదాయం కలవారిని ఆర్థికంగా వెనుకబడిన వారి గానే పరిగణిస్తూ, మరోవైపు రెండున్నర లక్షల ఆదాయం దాటిన వారి నుండి పన్నులు వసూలు చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. కనుక వెంటనే 8 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వాలన్నారు. ఆకాశాన్ని అంటే ధరల స్థిరీకరణకు ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని, వెనుకబడిన రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ కు మౌలిక సదుపాయాల కోసం ఉపాధి కల్పన కోసం మరిన్ని నిధులు కేటాయించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని కోరారు.

# స్టాఫ్ డయేరియాపై అవగాహన




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణంలో ఉర్దూ మున్సిపల్ హైస్కూల్, జిన్నా రోడ్, సీజనల్ వ్యాధులు స్టాప్ డయేరియా గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మంగళవారం మున్సిపల్ కమీషనర్ రఘునాథ రెడ్డి , డాక్టర్ శివప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పూజిత, డిపిఎం ఓ శివ శంకరయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీని వాసులు సూపర్‌వైజర్ జయమ్మ, ప్రధానోపాధ్యాయులు, శానిటరి ఇన్స్పెక్టర్ నూర్‌భాష, గోవింద రెడ్డి, పిడి శామ్యూల్, ప్రశాంత్, స్కూల్ ఉపాధ్యాయులు, మున్సిపల్, సచివాలయం, వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ఆదరణ మరువలేనిది

**ముక్కా వరలక్ష్మి**



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజల ఆదర అభిమానాలు మరువ రానివని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అన్నారు. మంగళవారం రైల్వే కోడూరు పట్టణంలోని పలు ప్రైవేట్ ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొని అనంతరం రాఘవరాజుపురం టిడిపి కార్యాలయంలో విలేకరులతో ముట్ట డించారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని రానున్న రోజుల్లో అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తామని ఎన్నికలలో తాము ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అంది స్తామని అన్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు, వెంకటగిరి రోడ్డు పలు అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే అభివృద్ధి ప్రణాళికలను ఏర్పాటు చేసి అనుమతులు రాగానే పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు సాయి వికాస్‌రెడ్డి, గుండయ్య నాయుడు, చంగల్ నాయుడు, పోతురు సుబ్రహ్మణ్యం, పోతురు కిషోర్, మల్లికార్జునరెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, ఉమాదేవి, తిమ్మిశెట్టి మని, సాలవు రమణరాజు పాల్గొన్నారు.

# వేతన జీవులపై ఆదాయం పన్ను తగ్గింపు కంటి తుడుపు చర్య మాత్రమే



**ఎ.రఘునాథరెడ్డి**

కడప అగ్రికల్చర్ మేజర్ న్యూస్ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్ లో నేడు చేసిన ప్రతిపాదనల వల్ల 'న్యూ టాక్స్ రెజిమ్'లో మాత్రమే కాస్త ఆదాయం పన్ను తగ్గింది. 6 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి ఏ తగ్గింపూ లేదు. 6 లక్షల నుంచి 9 లక్షల వరకు ఆదాయం ఉన్న వారికి 5 వేల రూపాయల మేర, 9 లక్షల నుండి 15 లక్షలు ఆ పైన ఆదాయం ఉన్నవారికి పదివేల రూపాయల మేర మాత్రమే ఆదాయం తగ్గింది. వేతన జీవులను ఇది బాగా నిరాశపరిచింది. ఓల్డ్ టాక్స్ రెజిమ్ వర్తించే ఉద్యోగులకు ఈ తగ్గింపు లేదు. ఒక పరిమితి దాటాక ఇన్సూరెన్స్ మెచ్యూరిటీ మొత్తాన్ని కూడా ట్యాక్స్ పరిధిలోకి తీసుకొచ్చి కేంద్ర ప్రభుత్వం మన దగ్గర ఉంటే మన దగ్గర ఉంటే కేంద్ర ప్రభుత్వం తిరోగమన చర్య చేపట్టింది. అందుకే, ప్రీమియం పొదుపు మొత్తాలకు పన్ను రాయితీ కోసం ఒక ప్రత్యేక సెక్షన్ ను ఇన్కమ్ టాక్స్ చట్టంలో పొందుపరచాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం డిమాండ్ చేస్తున్నది. బీమా పాలసీల ప్రీమియంపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ మేరకు పార్లమెంట్ సభ్యులకు దేశ వ్యాప్తంగా మెమోరాండంలు సమర్పించాం. ప్రజాభిప్రాయాన్ని మన్నించి కేంద్ర ఆర్థిక మంత్రి బీమా పాలసీదారుల ప్రయోజనాలను కాపాడాలి. ప్రజల్లో పొదుపు అలవాటు ధ్వంసం కాకుండా నిలబెట్టాలి.

# బడ్జెట్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు భరోసా

**మాదాసు మురళి**




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు భరోసా కల్పించేలా ఉందని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో రాష్ట్రరాజధాని అమరావతి అభివృద్ధికి దాదాపు 15 వేల కోట్లు ప్రత్యేక సహాయం, పోలవరానికి కావలసిన నిధులు, వెనుక బడిపోయిన ప్రాంతాలైన రాయలసీమ ప్రకాశం ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు కొప్పర్తి ఓర్వకల్లు పరిశ్రమ కేంద్రాలకు నీళ్లు విద్యుత్ మరియు రోడ్ల అభివృద్ధికి నిధులు విశాఖ-చెన్నై కారిడార్లో కొప్పర్తికి, వంటి ప్రత్యేక నిధులను కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కొరకు గతంలో ఎన్నడూ లేని విధంగా నిధులు కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో కృష్ణయ్య యాదవ్, భాస్కర్‌రెడ్డి, ప్రతాప్, లక్ష్మీనారాయణ, కమాల్‌భాష పాల్గొన్నారు.

# అంగన్వాడిలోనే చిన్నారులకు ఆధార్ నమోదు



పుల్లంపేట, మేజర్ న్యూస్ కామన్ సర్వీస్ సెంటర్ వారి ఒక సర్వీస్ అయిన శిశు ఆధార్ సేవ నుంచి మంగళవారం పుల్లంపేటలోని అంగన్వాడీ కేంద్రంలో 5 సంవత్సరాల లోపు వయసు పిల్లలకు ఉచితంగా ఆధార్ నమో దు చేయడం జరిగింది. 23 నుంచి 27వ తేదీ వరకు మండలంలోని వివిధ అంగన్వాడి కేంద్రాలలో సూపర్వైజర్లు ఇచ్చిన స్థానానికి అనుగుణంగా వెళ్లి నమోదు చేస్తామని, ఇందుకు కావలసిన డాక్యుమెంట్లు ఆంధ్రప్రదేశ్‌లో నమోదు అయిన ఒరిజినల్ బర్త్ సర్టిఫికేట్ తల్లిదండ్రుల ఇరువురి ఆధార్ కార్డులు, తల్లిదండ్రులలో ఎవరో ఒకరు వేలిముద్ర వేయవలసి ఉంటుందని కామన్ సర్వీస్ సెంటర్, శిశు ఆధార్ సేవా కేంద్రం ఇన్చార్జి సురేష్ తెలిపారు.

# పంచాయతీలలో పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

**– జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మీ ఆదేశం**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పంచాయతీలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నమయ్య జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మీ పంచాయతీ కార్యదర్శులను ఆదేశం చారు. జిల్లా వ్యాప్తంగా పంచాయతీలలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలిస్తున్నారు.ఇందులో భాగంగా మంగళవారం మదనపల్లి మండ లం, కొండామర్రిపల్లి పంచాయతీని సందర్శించారు.ఈ సందర్భంగా డిపిఓ ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో మార్పులు,వర్షాకాలం ప్రారంభం కావడంతో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.పారిశుధ్యం లోపిస్తే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు విజృంభించే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పంచాయతీలలో ఎప్పటి కప్పుడు పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు. దోమల నివారణ మందులను తరచూ పిచికారి చేయాలని ఆదేశించారు. పంచాయతీలలో మెరుగైన పారిశుద్ధ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహించరాదని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, అందులో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి



పుల్లంపేట,మేజర్ న్యూస్ విద్యా రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూటీఎఫ్ నాయకులు ఎంఈఓకి వినతి పత్రం అందజేశారు. 20 రకాల డిమాండ్లతో వారు ప్రభుత్వాన్ని సమస్యలపై స్పందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సివి రమణ మూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమణ, గౌరవ అధ్యక్షులు కే శంకరయ్య, సీనియర్ నాయకులు వరద రెడ్డి, శ్రీనివాస్, ఖాదర్‌భాషా, నారాయణ, బి. మల్లికార్జున, ట్రెజరర్ శంకరయ్య, యుటిఎఫ్ నాయకులు మల్లికార్జున, విశ్వనాథ్, నరసయ్య పాల్గొన్నారు.

## భవితను సందర్శించిన సమగ్ర శిక్ష అధికారిణి



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక భవిత దివ్యాంగ కేంద్రాన్ని సమగ్ర శిక్ష అభియాన్ ట్రైనింగ్, ప్రోగ్రాం రాష్ట్ర అధికారిణి కల్పన శైల సందర్శించారు. మంగళవారం భవిత కేంద్రంలోని పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కొద్దిసేపు భవిత కేంద్రంలో చదువుతున్న చిన్నారులతో ముచ్చటించారు. భవితలో చదువుతున్న చిన్నారులందరూ చక్కగా ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐఇ జిల్లా కోఆర్డినేటర్ కేశవరెడ్డి, అసిస్టెంట్ కోఆర్డినేటర్ రమణ మూర్తి, ఎంఇఓలు జాఫర్, స్టాలిన్ తో పాటు ఐఈఆర్టీలు యశోద, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల చెట్లు పంపిణీ

## మూడు సంవత్సరాల మెయింటెనెన్స్ ఖర్చులు ఏపీడి సోమశేఖర్ రెడ్డి..



కమలాపురం, మేజర్‌న్యూస్ : రైతులు అభివృద్ధి చెందడం కోసమే ఉపాధి హామీ పథకం కింద పండ్ల చెట్లు ఇవ్వడం జరుగుతుందని ఏపీడి సోమశేఖర్ రెడ్డి అన్నారు, మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అగ్రికల్చర్ హార్టికల్చర్ అసిస్టెంట్, ఉపాధి సిబ్బందికి రివ్యూ సమావేశం ఎంపీడీవో జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు అభివృద్ధి చెందాలని 5 ఎకరాల లోపు ఉన్న చిన్న సన్న కారు రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా ఇచ్చే పండ్ల చెట్ల గురించి అలాగే 3 సంవత్సరాల పాటు మెయింటెనెస్ ఖర్చులు ఎరువులకు, అంతర పంటకు, నీటి తగులకు ఇస్తారని రైతులకు తెలపాలన్నారు, మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని రైతులకు తెలిపి 5 ఎకరంలు తగ్గకుండా అప్లికేషన్స్ వచ్చేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో ఏపీఓ పార్థసారథి, జేఈ, టిఏలు, అగ్రికల్చర్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు..

# కేంద్ర బడ్జెట్ హర్షించదగ్గ విషయం

## బడ్జెట్ దేశాభివృద్ధికి సహకారం అధ్యాపకురాలు డాక్టర్ జి.విజయలక్ష్మి దేవి




కడప, మేజర్‌న్యూస్ : కేంద్ర బడ్జెట్ దేశాభివృద్ధికి సహకారం అని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ జి విజయలక్ష్మి దేవి అన్నారు, విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో 9 రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చారన్నారు, ఆర్థిక మంత్రి 48.21 లక్షల కోట్లతో బడ్జెట్ ను ప్రవేశపెట్టగా అందులో విద్యా నైపుణ్య అభివృద్ధికి 48 వేల కోట్లు రూపాయలను కేటాయించడం మౌలిక సదుపాయాల అధిక ప్రాధాన్యత ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు, గ్రామీణ అభివృద్ధికి 2.66 లక్షల కోట్ల రూపాయలు కేటాయించడం, మహిళాభివృద్ధికి 3 లక్షల కోట్లు కేటాయించడం, మౌలిక సదుపాయాల కోసము లక్షల కోట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు, స్టాండర్డ్ డిడక్షన్ 50వేల రూపాయల నుంచి 75 వేల రూపాయలకు పెంచడం కొంతవరకు నూతన విధానం ద్వారా పన్ను చెల్లింపుదారులకు కొంత ఊరట కలిగిందన్నారు, వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు 1.52 లక్షల కోట్లు కేటాయింపు చెప్పుకోదగ్గ అంశమని తెలిపారు, మహిళల ఆస్తుల రిజిస్ట్రేషన్ పై స్టాంపు పన్నును తగ్గించడం మహిళలకు ఆసాజననం, మహిళా అభివృద్ధి కోసం మూడు లక్షల కోట్లను కేటాయించడం మహిళా ఆర్థిక శాఖ మంత్రి యొక్క గొప్ప ఔదార్యం అన్నారు, యువత కోసం ఐదు పథకాలతో ప్రధానమంత్రి పథకాన్ని రూపొందించడం మేలైన అంశం, సోలార్ ప్యానల్ ద్వారా ఉచిత విద్యుత్తును అందించాలనే ఆలోచన కూడా కొంతవరకు పర్యావరణ పరిరక్షణ కోసము మేలు చేసేదిగా ఉందన్నారు, ఈ బడ్జెట్ దేశాభివృద్ధికి సహకారం అని తెలిపారు..

# ప్రతి విద్యార్థికి గురుకుల పాఠశాలలో అడ్మిషన్ కల్పించాలి

## రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్



రాజుపాళెం, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీట్లు కేటాయించాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్ చేశారు మంగళవారం వెల్లాలలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం అందించడంలో ముందంజలో ఉండాలన్నారు. గురుకుల పాఠశాలలో సీట్ల కొరత లేకుండా ఉండాలని అక్కడ మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల తగినట్లుగా ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలన్నారు. ప్రవేశ పరీక్ష పేరుతో విద్యార్థిలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని నామాత్రంగా ప్రవేశ పరీక్షలు ఏర్పాటు చేసి అసలైన పేద విద్యార్థులకు సీట్లు దక్కడం లేదన్నారు ప్రవేశ పరీక్షలో ఎంత మంది ఉత్తీర్ణత సాధించారు వారి పేర్లను నోట్స్ బోర్డ్ లో ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్నారు పదవ తరగతిలో 500 మార్కులు దాటిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ లో అడ్మిషన్ ఇస్తామని నిబంధన విధిస్తున్నారని ప్రతి విద్యార్థికి అడ్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పవన్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై లైంగిక వేధింపుల నివారణ కొరకే పోష్ చట్టం

మొదటిపేజీ తరువాయి



మహిళల పట్ల జరుగుతున్న మానసిక, శారీరక, ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఇలాంటి లైంగిక వేధింపులు రోజురోజుకు ఎక్కువ అవుతున్న సందర్భంలో వాటిని నివారించడం కోసం ప్రభుత్వ, ప్రయివేట్ మహిళలు విధులు నిర్వర్తిస్తున్న అన్ని సంస్థ లలోను అంతర్గత కంప్లైంట్ కమిటీ ల ద్వారా కంప్లైంట్ చేయడం తోనే లైంగిక వేధింపులు నివారణ సాధ్యం అని కావున ఈ పోష్ చట్టం పై ప్రతిఒక్కరు అవగాహన కలిగి పోష్ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలత మాట్లాడుతూ పురుషులతో పాటు మహిళలు కూడా పని చేసే ప్రతి చోట అంతర్గత కంప్లైంట్ కమిటీ లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, ఈ కమిటీ లలో మహిళనే చైర్ పర్సన్ గా ఉంటుంది, మిగతా వారు సభ్యులు గా ఉండాలని, అలాగే జిల్లా కేంద్రం లో లోకల్ కంప్లైంట్ కమిటీ ఉంటుంది అని ఇక్కడ ప్రతి కేసు నమోదు అవుతుంది అని ఈ చట్టం ద్వారా కింది స్థాయిలో నే లైంగిక వేధింపులు అరికట్టేందుకు అవకాశం ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కార్యాలయం సిబ్బంది, అన్ని సచివాలయ సిబ్బంది, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, సభ్యులు పాల్గొన్నారు.

# వాణిజ్య శాస్త్ర విద్యార్థులకు విస్తృత ఉద్యోగ అవకాశాలు

## ఉపకులపతి ఆచార్యకే కృష్ణారెడ్డి



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: వాణిజ్య శాస్త్రానికి విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఎప్పటిక ప్పుడు సరికొత్త జ్ఞానాన్ని ప్రోది చేసుకోవాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కే కృష్ణారెడ్డిఉద్బోధించారు. విశ్వవిద్యాలయంలోని 21వ శతాబ్ది గురుకులంలో కామర్స్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజానికి ఒక దీపదారిలా ఉండేలా జ్ఞానాన్ని పొందాలన్నారు. విశ్వవిద్యాలయం మీకు ఎన్నో నేర్పించి ఉంటుందని బయటికి వెళ్తున్న మీరు వైవియుకు కీర్తిని సాధించి పెట్టాలన్నారు. విశిష్ట అతిథి వైవీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ నిత్యము సానుకూల ఆలోచనలు చేయాలని సూచించారు. అందరు వెళ్లే మార్గంలో కాకుండా సరికొత్త దారిలో వెళితే ప్రత్యేక గుర్తింపుతో పాటు మరి కొంతమందికి ఉద్యోగా లు ఇచ్చేవారుగా నిలుస్తారన్నారు. ప్రధాన ఆచార్యులు ఆశ్చర్యపుత్తా పద్మ మాట్లాడుతూ కామర్స్ డిమాండ్ ఉన్న సబ్జెక్ట్ అని గుర్తుచేస్తూ చదవడం అదృష్టంగా భావించాలన్నారు. కామర్స్ ఆచార్యులు విజయభారతి, విభాగధిపతి డాక్టర్ రఘునాథ్, అక్కడమిక్ కన్సల్టెంట్లు విద్యార్థులు పాల్గొన్నారు

# సమయపాలన పాటించని వెలుగు ఆఫీస్ సిబ్బంది

## 11:20 టైం అయినా కాళీ కుర్చీల దర్శనం



వల్లూరు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డ్వాక్రా మహిళల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన వెలుగు ఆఫీస్ నందు సమయపాలన పాటించకపోవడం, 11:20 టైం అయినా కాళీ కుర్చీల దర్శనం ఇవ్వడం వల్లూరు మండలంలో చోటుచేసుకుంది, వెలుగు ఆఫీస్ నందు ఏపిఎం 1, ఏపీఎం 2, సీసీలు 5 మంది, అకౌంటెంట్ లు స్టాఫ్ ఉండగా, మంగళవారం 11:20 టైం అయినప్పటికీ అకౌంటెంట్, ఒక సీసీ తప్ప కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి, ఈ విషయంపై ఏపిఎం 1 ను చరవాణి ద్వారా వివరణ అడగగా ఆమె ఆఫీస్ పనిపైన డిఆర్ డిఏ ఆఫీసులో ఉన్నానని తెలిపింది, అలాగే ఏపీఎం 2 కు వివరణ కోసం మొబైల్ ద్వారా సంప్రదించగా స్పందించడంలేదు, గ్రామీణ పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెలుగు సంస్థ వెలుగు నింపడం లేదని ఆరోపణలు, సమయపాలన పాటించని సిబ్బంది ప్రజలకు అందుబాటులో లేని వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్న ప్రజలు..



## ఆధార్ స్పెషల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి : ఎంపిడిఓ



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదన పల్లి మండలం నందు ఈ నెల 23వ తేది నుండి 27 వరకు స్పెషల్ ఆధార్ క్యాంపులు నిర్వ హిస్తు న్నట్లు ఎంపిడిఓ భాను ప్రసాద్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా మంగళవారం మండలం లోని కోళ్లబైలు పంచాయతీ సచివాలయం పరిధిలో ఇందిరమ్మ కాలనీ మండల పరిషత్ స్కూల్ నందు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ క్యాంపులో స్కూల్ విద్యార్థులు మండెటరీ బయోమెట్రిక్ అప్‌డేట్స్ తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజలు అడ్రస్ ఇతర మార్పులు చేసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ భాను టీచర్లు, డిజిటల్ అసిస్టెంట్ నవీన్, మహిళా పోలీసు లావణ్య,ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ శూన్యం



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్‌కు ఎటువంటి లాభదాయక బడ్జెట్ శూన్య మని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు బోయిన శ్రీకాంత్ అన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మన రాష్ట్రానికి ఉపయోగపడే నిధులు కానీ పరిశ్రమలు కానీ పొందు పరచలేదని రాష్ట్ర ప్రజలను తీవ్ర అన్యాయానికి గురి చేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హెూదాను విభజన హామీ లను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పక్క రాష్ట్రమైన బీహార్ ప్రభుత్వం కేవలం 8 మంది ఎంపీలు ఉండి కూడా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి 20000 కోట్ల రూపాయల ప్యాకేజీ 26వేల కోట్ల రోడ్ల కనెక్టివిటీ కొత్త పరిశ్రమలు కొత్త మెడికల్ కాలేజీలు సాధిస్తే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎటువంటి లాభదాయకంగా బడ్జెట్లో కేటాయింపులు లేవని శ్రీకాంత్ విమర్శించారు.

### యువ బ్లడ్ గ్రూపు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్ :స్థానిక పాత బస్టాండ్ ఆవరణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని దాతలు ముందుకు వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యువ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు గురుప్రసాద్, సురేంద్ర లు తెలిపారు. నెహ్రూ యువజన కేంద్రం సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామని తెలిపారు రక్తదాన వారోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడమే కాక ఎప్పుడైనా ఎవరికైనా రక్తం అవసరం అయినప్పుడు ఫోన్ నంబర్ల ద్వారా 8886898483,9100995538 తెలుపాలని అధ్యక్ష కార్యదర్శులు కోరారు

## హెూంమంత్రి అనితను కలిసిన పీలేరు టిడిపి మహిళా నేత



పీలేరు మేజర్ న్యూస్ పీలేరుకు చెందిన టీడీపీ మహిళా నేత పుష్పావరద మంగళవారం రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను కలిశారు. రాష్ట్రాన్ని వేధిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమేసేందుకు తన కుమారుడు చైతన్య, రాష్ట్రానికి పెట్టు బడులు ఆకర్షించేందుకు తన కుమార్తె రోహిణీ రాయ్ రూపొందించిన ప్రణాళికలను హెూం మంత్రికి అందజేసినట్లు పుష్పావరద తెలిపారు. తాము అందించిన ప్రాజెక్టులపై ఆమె ఆసక్తి కనబరిచారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోనున్నట్లు హెూం మంత్రి హామీ ఇచ్చినట్లు పుష్పావరద తెలిపారు.

## అరచేతిలో వైకుంఠంలా కేంద్ర బడ్జెట్

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్ : కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి అరచేతిలో వైకుంఠంలా ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజధాని అమరావతికి వివిధ ఏజెన్సీల ద్వారా రూ. 15 వేల కోట్లు ఇప్పిస్తామని చెప్పిందే తప్ప గ్రాంట్ అని చెప్పలేదన్నారు. దీన్ని బట్టి చూస్తే అప్పు మాత్రమే అని పిస్తోందన్నారు. అయితే ఆ అప్పు ఎవరూ చెల్లిస్తారో అని ప్రశ్నించారు. విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వమే గ్రాంట్ ఇవ్వాలన్నారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టత ఇవ్వాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన బడ్జెట్‌లో ఎలాంటి అద్భుతాలు జరగవని, ప్రత్యేక హెూదా, కడప స్టీల్ ప్లాంట్, కొత్త ఓడరేవు, విశాఖమెట్రో, రైల్వేజోన్, విజయవాడ మెట్రో గురించి ప్రస్తావనే లేదన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సహాయం చేస్తామని చెప్పారు. కానీ ఎంత అని చెప్పలేదన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యల గురించి చెప్పక పోవడం గమనార్హమన్నారు.

## ఎగువపల్లి గ్రామంలో చివరి రోజు భాగవత సప్తాహం



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని ఎగువపల్లి గ్రామంలో గత ఐదు సంవత్సరాల నుండి గ్రామ పెద్దలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో భాగవత సప్తాహం నిర్వహిస్తారు. ఈ సంవత్సరం కూడా ఏడు రోజుల నుండి శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానం నందు భాగవత సప్తాహం కడప జిల్లా వ్యాప్తంగా చుట్టుపక్కల గ్రామాల భాగవత భక్తాతులు చదువుతున్నారు. మంగళవారం చివరి రోజు ఆ గ్రామంలో ఒక పండగ వాతావరణంలా నెలకొంది. ఆ గ్రామంలోని మహిళలు అందరూ అక్కడికి వచ్చి ఆ గుడి చుట్టూ కలశము చెంబు ఎత్తుకొని ప్రదక్షిణలు చేసుకుంటూ స్వామివారికి టెంకాయలు కొట్టుకుంటూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ భాగవత సప్తాహం చదివించడం వల్ల వర్షాలు బాగా కురుస్తాయని, పంటలు బాగా పండుతాయి అని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉంటారని ఆ గ్రామస్తుల నమ్మకం అని ఆ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అన్నారు.

## వాహనాలు తనిఖీ



వల్లూరు మేజర్ న్యూస్ ప్రతి ఒక్క వాహనదారుడు డ్రైవింగ్ పై అవగా హన కలిగి ఉండాలని వల్లూరు సబ్ఇన్స్పెక్టర్ కత్తి వెంకట రమణ అన్నారు, మండల పరిధి లోని గణేష్‌పురం బస్టాండులో మంగళవారం పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేసిన ఎస్సై, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే వ్యక్తికి లైసెన్స్ కలిగి ఉండాలన్నారు, ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు, ఫోర్ వీలర్ వాహనం అయితే సీట్ బెల్ట్ వాడాలన్నారు, వాహనాలకు ఆర్సి ఇన్సూరెన్స్ రోడ్ టాక్స్ తప్పనిసరిగా ఉండాలని తెలియజేశారు, పత్రాలు లేని వాహనాలకు జరిమానా చేయడం జరిగిందన్నారు, ప్రతి ఒక్కరూ కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా ఇంటికి వెళ్లాలని సూచించారు.

## డ్రాగన్ పంట పరిశీలించిన ఎంపీడీవో జ్యోతి



కమలాపురం మేజర్ న్యూస్ మండల పరిధిలోని జంబాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా వేసిన డ్రాగన్ పంటను సంబటూరు సుబ్బారెడ్డి పొలంలో పరిశీలించిన ఎంపీడీవో జ్యోతి, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండ్ల చెట్ల గురించి వివరించారు, డ్రాగన్ పంట గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు, రైతు మాట్లాడుతూ మొక్కలు నాటి మూడు సంవత్సరాలు అయిందని ఒకసారి రెండు టన్నుల పంట వచ్చిందని తెలిపారు, ఈ సంవత్సరం నుండి ఎక్కువ పంట వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసిన రైతులు, ఆమె వెంట ఏపీవో పార్థసారధి, పిప మేరీ, ఎఫ్‌ఏ రవీంద్ర ఉన్నారు.

## అధికారంలో ఉన్నది ప్రజల ప్రభుత్వం

### టిడిపి రైతు సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి



కమలాపురం మేజర్ న్యూస్ మాజీసీఎం జగన్మోహన్ రెడ్డి, కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర నాథ్ రెడ్డి అధికారం పోయినా ఇంకా అధికారంలోనే ఉన్నామనే భ్రమలోనే మామ అల్లుళ్ళు ఉన్నారని కమలాపురం నియోజకవర్గ టిడిపి రైతు సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి అన్నారు, కమలాపురం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉన్నది ముఖ్య మంత్రిగా ప్రజా సేవకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు, రాష్ట్ర అభివృద్ధి ప్రజల క్షేమమే చంద్రబాబు నాయుడు లక్ష్యం అన్నారు, గతంలో హత్యా రాజకీయాలు ప్రోత్సహించింది వైసీపీనే అన్నారు, వినుకొండలో వ్యక్తిగత కారణాలతో హత్య గావించబడితే దానికి రాజకీయ రంగు పులిమి ప్రయోజనం పొందాలని వైసీపీ పార్టీ చూస్తోందన్నారు, సొంత చిన్నాన్నను అత్యంత కిరాతకంగా ఉద్దేశపూర్వకంగా గొడ్డలితో నరికి చంపినప్పటికీ ఆ విషయాలు బయటకు పొక్కనీయకుండా చేసిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుం దన్నారు, అధికారం కోల్పోయి దాదాపు రెండు నెలలు కావస్తున్నా ఇంకా తాను ఎమ్మెల్యేనే అనుకునే భ్రమలో మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ఉన్నారని అందుకే తన కార్యాలయంలో ఇంకా ఎమ్మెల్యే కార్యాలయం అంటూ బోర్డు పెట్టుకొన్నా రన్నారు, ఇప్పటికైనా తమ ఓటమికి కారణాలను తెలుసుకొని అసత్య ప్రచారాలు మానుకొని ప్రజల పక్షాన నిలబడితే బాగుంటుందని హితవు పలికారు.

## తాళ్లపాకలో వేడుకగా రథోత్సవం



రాజంపేట, మేజర్ న్యూస్ అన్న మాచార్యుల జన్మస్థలమైన తాళ్లపాకలో జరుగుతున్న సిద్దేశ్వర స్వామి, చెన్నకేశవ స్వామివార్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి రథోత్సవం వైభవంగా జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఎంతో శోభాయమానంగా అలంకరించిన రథం పై ఊరేగుతూ తాళ్లపాక మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. గోవింద నామ స్మరణలు, భజన బృందాల కోలాటాల నడుమ ఆద్యంతము కనుల పండుగ సాగిన ఈ కార్యక్రమాలను భక్తులు ఆనందోత్సవాలతో తిలకించారు. కార్య క్రమంలో తాళ్లపాక దేవాలయాల సమూహ ఇన్స్పెక్టర్ బాలాజీ, గురు స్వామి యాదవ్, వినోద్ కుమార్, సర్పంచ్ గౌరీ శంకర్, తిరుమల తిరుపతి దేవ స్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ప్రోగ్రామ్ అసిస్టెంట్ గోపి బాబు, ఆర్ స్వామి నాయక్, దేవరాజులు, ధర్మచార్యులు గంగనపల్లి వెంకటరమణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కారుకు ఎమ్మెల్యే స్టిక్కర్.. అందులో ఉన్నది మాజీ ఎమ్మెల్యే ..!




చెన్నూరు మేజర్ న్యూస్ : మండలంలోని మైనార్టీ కాలనీలో మంగళ వారం ఒక ఆశ్చర్యకరమైన విషయం జరిగింది. మండలానికి ఎమ్మెల్యే స్టిక్కరుతో ఉన్న కారు రావటంతో అందరి చూపు ఆ కారుపైనే పడింది. ఎమ్మెల్యే స్టిక్కర్ ఉన్న కారు కావటంతో ఎమ్మెల్యే ఏమైనా అధికారిక లేక ఇంకేమైనా కార్యక్రమానికి వస్తున్నారా? అని అక్కడ ఉన్న కొందరు అను కున్నారు. తీరా చూస్తే అందులో కమలాపురం మాజీ శాసన సభ్యులు కార్యకర్తల సమావేశానికి ఆ కారులో వచ్చారు. ఆ కారుకు ఉన్న కారు అద్దానికి మాత్రం మాజీ ఎమ్మెల్యే పేరు ఉన్న ఎమ్మెల్యే స్టిక్కర్ ఉండటం ఇప్పుడు చర్చనీయాం శమైంది.ఎన్నికలు అయిపోయి ఫలితాలు వచ్చి ఎమ్మెల్యే మారి కూడా దాదాపు రెండు నెలలు కావస్తున్న ఇంకా కారు అద్దానికి ఎమ్మెల్యే స్టిక్కర్ తీసివేయ కుండా తిరుగుతుండడం చూసి టీదుకాణం వద్ద ఉన్న ప్రజలు ఎమ్మెల్యే కాకపోయినా ఇంకా ఎమ్మెల్యేగా ఉన్నారేమో అనుకుంటున్నా రని పలువురు చర్చించుకుంటున్నారు. అధికారిక కార్యకలాపాలకు జాప్యం జరగకుండా ప్రయాణంలో ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎమ్మెల్యే పేరిట ఉన్న స్టిక్కర్లను అందిస్తుందిని అయితే ఇంకా ఎమ్మెల్యే స్టిక్కర్ ఉన్న కారులో మాజీ ఎమ్మెల్యే తిరుగుతుండడంతో పలువురు విమర్శిస్తున్నారు.

# డెంగ్యూ విష జ్వరాలు రాకుండా జాగ్రత్తలు పాటించండి



బద్వేల్ మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటయ్య నగర్‌లో ఒక డెంగ్యూ సస్పెక్టెడ్ కేసు నమోదు కావడంతో అప్రమత్తమైన వైద్య సిబ్బంది, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది చేత హౌస్ టు హౌస్ ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, ఏఎల్ఓ ఆపరేషన్ చేయించి, డెంగ్యూ సస్పెక్టెడ్ కేసు గృహం నుండి మొదలుపెట్టి, దాదాపు 100 గృహాల వరకు ఐఎస్ఇర్ ఫోకల్ స్ప్రేయింగ్ చేయించడం జరిగింది. తదుపరి ప్రజలు అందరూ దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని వ్యక్తిగత పరిశుభ్రత ఇంటి పరిసరాలు పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్, హెల్త్ ఎడ్యుకేటర్, బి.యంగయ్య, మున్సిపాలిటీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్ఎస్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# దోమకాటు - ఆరోగ్యానికి చేటు

**సబ్ యూనిట్ అధికారి: సిద్ధయ్య**



వేముల, మేజర్‌న్యూస్ : వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చాగలేరు లో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో నీటి తొట్టెలో అబెట్ తో పిచికారి చేసి, డెంగ్యూ వ్యతిరే మాసోత్సవం సందర్భంగా దోమల నివారణ కొరకు ఏ.సి.యం మరియు సైఫోనోథ్రిన్ పిచికారీ చేయడమైనది. ఈ కార్యక్రమములో సబ్ - యూనిట్ అధికారి సిద్ధయ్య. మాట్లాడుతూ ప్రజలు దోమకాటు కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయి అని లార్వా నిర్మూలన కొరకు ఫ్రైడే- డ్రైడే ని పాటించాలని. అని పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను ,వాడని బావులను పూడ్చి నీరు నిల్వకుండా చూడటం. చెత్త చెదారం మురుగు కాల్వల్లో చేరకుండా ఏర్పాటు చేయడం. మురుగు కాల్వలు పూడిక తీసి నీరు పారేలా చూడాలి అని సిద్ధయ్య అన్నారు. ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ లక్ష్మి కల్యాణి, హెల్త్ సూపర్ వైజర్ రమేష్, ఆరోగ్య కార్యకర్తలు గోపాల్. ప్రభావతి ఆశా కార్యకర్తలు శివమ్మ, రమణమ్మ పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాన్ని పరిశీలించిన స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సిసోడియా

మొదటిపేజీ తరువాయి



పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదనపల్లె రాయచోటి ఆర్డీవోలు, తాసిల్దార్ లు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# లోప భూయిష్టంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్

**కార్పొరేట్ దోపిడీకి ఊత మిస్తున్న బిజెపి**

**నిరుద్యోగం ఒక సామాజిక సమస్య**

**యువజన సమాఖ్య మాజీ జిల్లా అధ్యక్షులు జి చంద్రశేఖర్**



కడప ఏడురోడ్లు, మేజర్ న్యూస్: కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లోప భూయిష్టంగా ఉందని కార్పొరేట్ దోపిడికి బిజెపి ఊత మోగిస్తోందిని నిరుద్యోగ సమస్యను సామాజిక భాధ్యత గా చూడాలనీ యువజన సమాఖ్య మాజీ జిల్లా అధ్యక్షుడు జి చంద్ర శేఖర్ అన్నారు మంగళవారం నగరంలోని స్థానిక భారత ప్రజా తంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కార్యాల యంలో జిల్లా అధ్యక్షులు ఎం చిన్ని అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్, నిరుద్యోగం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ భారత దేశంలో 145 కోట్ల మంది జనాభా ఉన్నారని 86 కోట్ల మంది యువత ఉన్నా వారికి నైపుణ్యం, సామర్థ్యం పెంచే కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం చేపట్టక పోవడం శోచనీయమ న్నారు 2022 నుండి నేటి వరకు దేశంలో 1, 75, వేల మంది ఆత్మహ త్యలు చేసుకున్నారని వారికి ప్రధాని నరేంద్ర మోడీ భాధ్యత వహించాలని డిమాండ్ చేశారు నిరుద్యోగ యువత జీవితాన్ని ప్రభుత్వాలు, పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు పాలకుల విధానాలే ఇందుకు కారణమన్నారు నిరుద్యోగం ఒక సామాజిక భద్రతగా, భాధ్యతగా సమస్యగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించినా ప్రభుత్వాలు పెట్టే బడ్జెట్లలో నిరుద్యోగ నిర్మూలనకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు నిధుల కేటాయింపు లేకపోవడంతో దేశాభివృద్ధి కుంటుపడుతోందని ఆయన వ్యాఖ్యానించారు. మంగళవారం పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రజలను నిరాశ పరిచే విధంగా ఉందని చెప్పారు దేశ నిరుద్యోగ యువతను ఊబిలోకి నెట్టుతున్నట్లుగాను స్పష్టంగా కనపడుతోందన్నారు. నరేంద్ర మోడీ క్యాబినెట్ నిర్ణయాలు దేశంలో ఆర్థిక అంతరాలను పూడ్చలేని అఘాతంగా మారుస్తున్నాయని విమర్శించారు. ఈ సెమినార్లో సిపిఎం కడప నగర కార్యదర్శి ఏ.రామ్మోహన్, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శివకుమార్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.దస్తగిరి రెడ్డి, సిఐటియు కడప నగర కార్యదర్శి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

**ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు**



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవిం చడం చట్ట వ్యతిరేకమని, నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు జిల్లాలోని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్.పి ఆదేశాల మేరకు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో బహిరంగంగా మద్యం సేవించే ప్రాంతాలను పోలీస్ అధికారులు, సిబ్బంది గుర్తించి, పంచాయతీ రాజ్/మున్సిపల్ శాఖల సిబ్బంది సహకారంతో స్వయంగా శుభ్రం చేయించారు. ఫలితంగా బహిరంగంగా మద్యం సేవించే ప్రదేశాలు కనుమరుగై బహిరంగంగా మద్యం సేవించకుండా ఉండడం వలన నేరాలు తగ్గుముఖం పడతాయని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆకాంక్షించారు.



# సబ్ కలెక్టరేట్ ఫైళ్ల దగ్ధంలో బయటపడుతున్న తిమింగలాలు...

మొదటిపేజీ తరువాయి









హస్తుడనే పేరుంది. దానికి తోడు రాజకియ అండ, అధికారుల ప్రసన్నం మెండుగా ఉండడంతో ఇదే అదునుగా వైసీపీ పాలనలో దొరికినంత దోచుకున్నట్లు తెలుస్తోంది. వివాదాస్పద భూములను టార్గెట్ చేసి అందులో ఓ కక్షి దారున్ని నయానో, భయానో దగ్గరికి చేర్చి అతని వద్ద ఉన్న భూ రికార్డుల ఆధారంగా అగ్రిమెంట్ చేసుకుని, ఆ రికార్డులను తనకు అనుకూలంగా ఉన్న అధికారుల ద్వారా ఎన్ఓసీ తీసుకుని తన పేర రిజిస్టర్ చేసుకోవడం పరిపాటిగా మార్చుకున్నాడు. తద్వారా రోడ్డులకో, ప్రాజెక్టులకు ప్రభుత్వం భూములు తీసుకునే క్రమంలో నష్ట పరిహారం కింద కోట్లలో ప్రభుత్వ సొమ్ము కాజేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ అధికారులు రైస్ మిల్ మాధవరెడ్డి ఇంట్లో నుంచి కంప్యూటర్లు, హార్డ్ డిస్కులు, కొన్ని కీలక డాక్యుమెంట్లను సబ్ కలెక్టర్ కార్యాలయానికి తరలించడంతో పాటు అతని ఇంట్లో సుమారు 20 మంది రెవెన్యూ సిబ్బంది విస్తృత తనిఖీలు మంగళవారం చేస్తుండడం ఆరోపణలకు బలమిస్తోంది.

సబ్ కలెక్టర్ కార్యాలయ ఘటనపై మాధవరెడ్డి పాత్ర..?

సబ్ కలెక్టర్ కార్యాలయం అగ్నికి ఆహుతైన ఘటనలో పెద్ద ఎత్తున భూ కుంభకోణ ఆరోపణలు వస్తున్న రైస్ మిల్ మాధవరెడ్డి పాత్ర ఏమైనా ఉందా అన్న కోణంలో కూడా పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ కేసు విచారణకు ఎఎస్పీ రాజ్ కమల్ ను స్పెషలాఫీసర్‌గా నియమిస్తూ డిజిపి సోమవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఆయన ఆధ్వర్యంలోని బృందం అన్ని కోణాల్లో లోతైన దర్యాప్తును వేగవంతం చేసింది.

# లైంగిక వేధింపుల నివారణపై అవగాహన

**మహిళల పట్ల వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**

**సిడిపిఓ వి.సునీత**



వేంపల్లె మేజర్ న్యూస్: పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణపై ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఈ సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. లైంగిక వేధింపుల నివారణకు భారత ప్రభుత్వం 2013 ఏప్రిల్, 23న పోష్ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. ఒక మహిళ తన ఇంటి నుంచి బయటకు వెళ్లి ఏ ప్రాంతంలో పని చేస్తుందో ఆ ప్రదేశమంతా పోష్ చట్టం పరిధిలోకి వస్తుందన్నారు. అలాగే మహిళలు పనిచేసే ప్రదేశాల్లో లైంగిక వేధింపులపై తీసుకోవలసిన చర్యలు వివరించారు. వేధింపుల ఫిర్యాదు చేసేందుకు ప్రతి కార్యాలయంలో ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, దీంతో మహిళలు న్యాయం పొందవచ్చన్నారు. ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీ ఎంక్వయిరీ ద్వారా తయారు చేసిన నివేదికను జిల్లా స్థాయి లోకల్ కంప్లయింట్ కమిటీకి పంపించి, వేధింపుల తీవ్రతను బట్టి చట్టపరమైన శిక్ష విధించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా జిల్లాస్థాయిలో ఇచ్చిన తీర్పులో సంతృప్తి పొందకపోతే పోష్ చట్టం కింద కోర్టును ఆశ్రయించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దివిజ సంపతి, ఏఎస్సై వేణుగోపాల్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు స్వర్ణలత, నాగరత్న, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారం లేనిదే విద్యుత్ ప్రమాదాలు నివారించలేము

**విద్యుత్తును భూతంలా చూడాలి, జాగ్రత్తలు వహించాలి - విద్యుత్ అంతరాయాలను పూర్తిగా నివారించాలి**

**సేవల పై వినియోగదారుని సంతృప్తికరస్థాయిని పెంచాలి : ఎస్.ఇ. రమణ**





తొండూరు- సింహాద్రిపురం, మేజర్న్యూస్ : ఉమ్మడి వైయస్సార్ జిల్లా విద్యుత్ శాఖ అధికారి సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ రమణ మొదట తొండురు మండలంలోని 33/11 కె.వి మల్లటల సబ్స్టేషన్, తొండురు తదితర ప్రాంతాలలోని ట్రాన్స్ఫార్మర్లను, లైన్లను క్షేత్రస్థాయిలో స్వయంగా తిరిగి పరిశీలించి అధికారులకు తగు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తొండురు, సింహాద్రిపురం మండలాల అధికారులు, సిబ్బందితో తొండురులోని కరెంట్ ఆఫీసులో సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ లూజు లైన్లను, తక్కువ ఎత్తులో ఉన్న లైన్లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధిక శాతం విద్యుత్ ప్రమాదాలు నిర్లక్ష్యంతోనే సంభవిస్తున్నాయి, అప్రమత్తతతో ప్రమాదాలు నివారించాలని , క్షణం ఆలోచించి ఎత్తయిన లోడుతో వెళ్లేటువంటి వాహనాలు పైన ఉన్న లైన్లను గమనించి ముందుకు వెళ్లాలని సూచించారు. విద్యుత్ పనులు చేసేటప్పుడు విధిగా సిబ్బంది భద్రత నియమాలు పాటించాలని హెచ్చరించారు. పాటించని వారిపై తగు చర్యలు తప్పవు అని అన్నారు. రైతుల విద్యుత్ సమస్యలైన ట్రాన్స్ఫార్మర్ ఫీజులు వేయడం, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం వంటి తదితర పనులుపై వెంటనే స్పందించండి.అంతరాయాలు అధికంగా ఉన్నాయి.లైన్లలో తిరిగి సమస్యలను గుర్తించి ముందస్తు మరమ్మత్తులు చేసి అంతరాయలను అరికట్టి నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించాలని ఆదేశించారు.లో వోల్టేజి సమస్యలు తలెత్తకుండా అవసరమైనన్ని కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వినియోగదారులతో వాట్సఅప్ గ్రూపులను ఏర్పాటు చేసి వారి విద్యుత్ సమస్యలను పరిష్కరించి సంస్థపై వారి సంతృప్తికర స్థాయిని పెంచే విధంగా ప్రతి ఉద్యోగి విద్యుత్ సేవలు అందించాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచుటలో భాగంగా విద్యుత్ స్తంభాలను తాకకుండా, తెగిపడిన విద్యుత్ వైర్లను తాకకుండా మరమ్మత్తులు విద్యుత్ శాఖ సిబ్బందితో చేయించుకునే విధంగా ప్రజలలో అవగాహన కల్పించుటకు వార్తాపత్రికల ద్వారా, లోకల్ టీవీల ద్వారా ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పించి విద్యుత్ ప్రమాదాలను అరికట్టాలని తెలిపారు.

**విద్యుత్ బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించండి**

వినియోగదారుడు తమ విద్యుత్ సమస్యలపై వచ్చినప్పుడు క్షేత్ర స్థాయిలోని సిబ్బంది, అధికారులు వారితో మమేకమై మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి విద్యుత్ సమస్యలను సావధానంగా విని పరిష్కరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పులివెందుల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, పులివెందుల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జయసుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ రెడ్డి, సుబ్రమణ్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటిని ఒడిసి పట్టేదెలా..!

**- పాలకులు స్పందించరు - విపక్ష నాయకులు మాట్లాడరు**

**- విడగొట్టిన కేంద్రం పట్టించుకోదు**



కడప ఐటిఐ సర్కిల్, మేజర్ న్యూస్: ప్రతి ఏటా సముద్రం పాలవుతున్న వీటిని ఒడిసి పట్టేదెలా..ఈ వరద నీటికి అడ్డుకట్ట వేసేందుకు పాలకులు స్పందించరు.. ఈ విషయం విపక్ష నాయకులు మాట్లాడరు.. విడగొట్టిన కేంద్రం అసలు పట్టించుకోదు అని సామాజిక విశ్లేషకులు ఓబులరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఆంధ్రప్రదేశ్ కు ఎగువున ఉన్న కర్ణాటక ప్రాంతంలో వర్షాలు మెండుగా కురవడం, వరద నీరు వృధాగా సముద్రంలోకి వెళ్లడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం కూడా లక్షలాది క్యూసెక్కుల చొప్పున వరద నీరు సముద్రంలోకి వెళుతోందని తెలిపారు. లక్షల క్యూసెక్కుల గోదావరి నీళ్లు ప్రతి ఏడు సముద్రము పాలు అవుతూనే ఉన్నాయన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్, గండికోట,సోమశీళ,కండలేరు. పులిచింతల మొదలగు ప్రాజెక్టులలో నీళ్లు లేకపోయినా వర్షాలతో వచ్చిన నీళ్లన్ని ప్రకాశం బ్యారేజి వద్ద సముద్రము పాలవుతూనే ఉన్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో పట్టిసీమ మోటర్స్ బంధ్ చేయాల్సి వస్తుంది కారణం ఏకకాలంలో గోదావరినదికి, క్రిష్ణా నదికి వరదలు రావడం అన్నారు. ఇలాంటి సమయాలలో దుమ్ముగూడెం టేల్పైంగ్ పాండ్ ప్రాజెక్టు లాంటిది ఉండి ఉంటే 150టీ ఎమ్ సి ల వరద నీటిని నాగార్జున సాగర్ కు తరలించే అవకాశం ఉంటుందన్నారు, కర్ణాటక రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో తుంగభద్ర, ఆలమట్టి డ్యామ్ లు నిండి వస్తున్న తుంగభద్ర, క్రిష్ణా జలాలను శ్రీశైలం ప్రాజెక్టులో ఉంచి కేంద్రం నిర్మించతలపెట్టిన తీగెల వంతెన నిర్మాణం బదులుగా బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ నిర్మించి తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలకు నీళ్లను అందించే నిర్దిష్టమైన ప్రణాళికలు మన తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పాలకులు కేంద్ర సహకారంతో చేయగలిగితే రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాలకు సమాన నీటి పంపకాలు చేయవచ్చు అని అభిప్రాయపడ్డారు. మంచి నీళ్లు దొరకక చాలా దేశాలు సముద్రపు ఉప్పు నీటిని శుద్ధి చేసికొను అక్కడ ప్రజలకు త్రాగు, సాగు నీరు అందిస్తుంటే మన రాష్ట్రంలో వందల, వేల టీఎమ్సీలు వృధాగా సముద్రము పాలు చేస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కోసం మన ముఖ్య మంత్రులు టెక్నాలజీని ఉపయోగించి ప్రాజెక్టు లను నిర్మించి అన్ని ప్రాంతాలకు సమానంగా అందిస్తే మన రైతులు సంపద సృష్టిస్తారు తద్వారా పారిశ్రామిక వేత్తలు కూడా ఉద్యోగ కల్పన చేస్తారని వెల్లడించారు. ఆ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని అయన కోరారు.

# పోష్ చట్టము పై శిక్షణా కార్యక్రమం



బద్వేల్ మేజర్న్యూస్:ఈ రోజు బద్వేలు లోని ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరములో పోష్ చట్టము 2013 చట్టము పైన బద్వేలు రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉన్నటు వంటి మండల అధికారులకు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అదికారిణి డి. శ్రీలక్ష్మి వారి ఆధ్వర్యములో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో డి. శ్రీలక్ష్మి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నివారణ చట్టము పోష్ చట్టము 2013ను పటిష్టంగా ప్రతి పనిచేయు ప్రభుత్వ, ప్రైవేటు, ఇతర సంస్థల యందు పని చేయుచున్న వారు అనగా సంఘటిత, అసంఘటిత రంగాలకు చెంది 10 మందికి పైగా ఉద్యోగులు కలిగిన సంస్థలు అన్ని కూడా ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని అలాగే ప్రతి మూడు నెలలకు ఒక సారి కమిటీ సమావేశం నిర్వహించాలని ఫిర్యాదులు ఉంటె వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కమిటీ 3 సంవత్సరాల కాల పరిమితితో పని చేస్తుందని అలాగే, చిన్న పిల్లల రక్షణ కొరకై 1098, మహిళల సమస్యల కొరకై 181, 112 టోల్ ఫ్రీ నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వేధింపులకు గురైన మహిళలు మునిసిపల్ స్థాయిలో మునిసిపల్ కమీషనర్, మండల స్థాయిలో తహసిల్దార్లకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదు చేసినటువంటి వారి వివరాలను గోప్యంగా ఉంచాలని, ఒకవేళ నేరుగా అధికారులకు ఫిర్యాదు చేయలేని పరిస్థితులలో బాధిత మహిళాలు ఫిర్యాదు ఇవ్వడానికి ప్రతి కార్యాలయము నందు ఒక కంప్లైంట్స్ బాక్స్ను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో బద్వేలు డిఎస్పీ చంద్రమోహన్ మాట్లాడుతూ ఈ చట్టమును ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల యందు నిష్పక్షపాతంగా అమలు పరచాలని సూచించారు. అదేవిధంగా బద్వేలు డిఎస్పీ టి. వెంకటేశులు మాట్లాడుతూ, ప్రతి సంస్థ కార్యాలయాల యందు ఎటువంటి వేధింపులు మహిళల పట్ల జరుగకుండా ఉండేందుకు ఈ చట్టం చాల ఉపయోగకరముగా ఉంది అని, మహిళలు ధైర్యంగా ప్రతి పరిస్థితిని ఎదుర్కొనే ఆత్మా సైర్యాన్ని ఈ చట్టము కల్పిస్తుంది అని తెలియజేసారు.ఈ కార్యక్రమములో, సిడిపిఓ యం. శ్రీదేవి, యస్. శ్రీదేవి, ఎన్. లక్ష్మి దేవితో పాటు బద్వేలు డిఎల్డిఓ వి. రజనీ కాంత్, ఎమ్మార్వోలు, ఎంపిడిఓలు, పంచాయత్ రాజ్ శాఖ అధికారులు, పోలీసు శాఖ అధికారులు, ఐసిడిఎస్ పి.డిలు సూపర్వైసర్లు మరియు ఆఫీసు సిబ్బంది ఎన్. అశ్వని, పి.వి. సునీత, జి.ఉమాదేవి పాల్గొన్నారు.

# కేంద్రం బడ్జెట్‌ను తేవడంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ విఫలం

**ఆర్టీఐ చైర్మన్ కోటిపాటి లక్ష్మయ్య**



కడప సిటి మేజర్ న్యూస్: రాష్ట్ర అభివృద్ధికి నిధులు రప్పించడంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు పూర్తిగా విఫ్లమయ్యారని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టీఐ ఛైర్మన్ కోటపాటి లక్షుమయ్య అన్నారు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక సహాయం పేరిట కేంద్రం ఆంధ్రప్రదేశ్ కు మోసం చేసిందని మండి పడ్డారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ రాజధాని కోసం రు.15 వేల కోట్లు నామమాత్రపు ప్రకటన చేయడం దుర్మార్గమన్నారు. అది కూడా కేంద్ర ఏజెన్సీల ద్వారా అప్పులు ఇప్పించే ప్రణాళిక, పోలవరం పై స్పష్టమైన హామీ ఇవ్వని కేంద్రం,ప్రత్యేక హెూదా ప్రస్తావనే లేదన్నారు. జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రస్తావనలేదన్నారు.ఎన్డీఏ ప్రభుత్వంలో చంద్రబాబు పవన్ ఉండి కూడా ఒత్తిడి చేయలేక పోయారని దుయ్యబడ్డారు.

# పోస్కో కేసులో సంచలన తీర్పు

**రూ. 3వేల జరిమానా - రెండున్నర ఏళ్ళు అబ్జర్వేషన్**

కడప క్రైమ్ మేజర్ న్యూస్: బాలిక అత్యాచార కేసులో కడప మెజిస్ట్రేట్ సంచలన తీర్పు వెల్లడించారు. రూ. 3వేల జరిమానా తో పాటు రెండున్నర ఏళ్ళు అబ్జర్వేషన్లో ఉండేలా మంగళవారం తీర్పు వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. చక్రాయపేట మండలం మరియు గ్రామంలో 12.08. 2021వ తేదిన 09 సంవత్సరాల మైనర్ బాలికను అత్యాచారం చేసి ఎవరికైనా చెప్తే చంపుతానని బెదిరించిన 15 సంవత్సరాల వయసు గల బాలుడి జువెనైల్ పై చక్రాయపేట పోలీస్ స్టేషన్ నెం. 78/2021 యు/సెక్షన్ 354(డి), 376(ఎబి ) ఐపిసి సెక్షన్ 6 r/w 5 (1), (ఎ), (అ) ం 12, సెక్షన్11 పోస్కో యాక్టు-2012 గా అప్పటి చక్రాయపేట ఎస్ ఐ రఘురాం కేసు నమోదు చేయగా, అప్పటి పులివెందుల ఎస్ డిపిఓ శ్రీనివాసులు కేసు విచారణ చేసినారు. జేసిసి నం 09/2022 అయిన ఈ కేసులో మంగళవారం కడప జువైనల్ జస్టిస్ బోర్డు చైర్ పర్సన్ జడ్జి నందిని రూ. 3000/- జరిమానాతో పాటుగా జువైనల్ ను సంస్కరించడానికి రెండున్నర సంవత్సరాలు అబ్జర్వేషన్ హెూమ్ కు పంపుతూ తీర్పు ఇవ్వడమైనది. కేసును పిపి శ్యామ సుందర్ రెడ్డి వాదించారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత

మొదటిపేజీ తరువాయి

జరిగే.. విజయదశమి ఉత్సవాల నిర్వహణకు మట్టితో చేసిన ఉత్సవ విగ్రహాలను మాత్రమే వినియోగించేలా ప్రజాల్లో అవగాహన పెంచాలన్నారు. అందుకోసం కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన నిబంధనల మేరకు ముందస్తుగా విగ్రహాల తయారీదారులకు హెచ్చరికలు జారీ చేస్తూ.. పివోపి విగాహల తయారీని అరికట్టి పర్యావరణ సహిత మట్టిబొమ్మ లను మాత్రమే తయారు చేసి అమ్మకాలు చేపట్టేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని మున్సిపా లిటీలు, పంచాయతీల పరిధిలో మట్టివిగ్రహాలను వాడి పూజలు చేసి నిమజ్జనం చేసేలా ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన పెంచాలన్నారు. అందుకోసం పాఠశాలల్లో, పబ్లిక్ లో పోస్టర్లు, కరపత్రాలు, మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. పివోపి విగ్రహాల వాడకం వల్ల పర్యావరణానికి జరిగే అనర్థాలు, మట్టి విగ్రహాల వాడకం వల్ల జరిగే లాభాల గురించి తెలియజేయలన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే వారిపై ధిక్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఎన్ఫోర్స్మెంట్ టీమ్ కఠినంగా వ్యవహరించాలాని సూచించారు. అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్ సమన్వయంతో పనిచేసి.. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలన్నారు.గణేష్ ఉత్సవా లకు మట్టి విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహిస్తూ.. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వారు ప్రచురించిన గోడ పత్రాలు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారుఈ సమావేశంలో ఏఎస్పీ సుధాకర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ డా.పి. శ్రీనివాసులు, జిల్లా ఫైర్ అధికారి ధర్మారావు, నాలుగు డివిజన్ల ఆర్డీవోలు, విసి ద్వారా ఆయా మున్సిపల్ కమీషనర్లు, పంచాయతీ శాఖ అధికారులు, సంబందిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ రికార్డులను జల్లెడ పడుతున్న అధికారులు..

## ఆర్డీఓ సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో రంగంలోకి ఐదు బృందాలు..
## సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుతున్న తహసీల్దార్ కార్యాలయ రికార్డులు..

మదనపల్లె మేజర్‌న్యూస్ : మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన కీలక దస్త్రాలు, వివిధ రకాల భూములకు చెందిన కీలక డాక్యుమెంట్లు దగ్ధమైన సంగతి తెలిసిందే. ఈ సంఘటనను తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి సమగ్ర విచారణ చేపట్టి దోషులను పట్టుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు, సిఐడి ఛీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ లను సోమవారం ప్రత్యేక హెలికాప్టర్ లో మదనపల్లె కు పంపించారు. సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని నిశితంగా పరిశీలించిన డిజీపి అధికారుల నివేదిక మేరకు ఇది ప్రమాదం కాదని ఉద్దేశ పూర్వకంగా జరిగిన చర్య అని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చేకూరి మాట్లాడుతూ 25 రకాల అంశాలకు చెందిన దస్త్రాలు కాలిపోయినట్లు నిర్ధారణ కు వచ్చామన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో మదనపల్లె రెవెన్యూ డివిజన్ లోని 11 మండలాల్లో ఏప్రిల్ 4, 2022 నుంచి భూముల కు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరిగాయి, ఏ రికార్డులు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాయి, ఏయే భూములు వాస్తవ పొజీషన్ నుంచి సెటిల్‌మెంట్ ల్యాండ్ కిందకు మారాయి తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించేందుకు ఐదు బృందాలను ఏర్పాటు చేశారు. రాయచోటి ఆర్డీఓ రంగస్వామి ఆధ్వర్యంలో రాయచోటి తహశీల్దారు జయన్న, నయాజ్ అహ్మద్ లను నియమించారు. వీరు తంబళ్లపల్లె, ములకలచెరువు, కురబలకోట మండలాల్లోని రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తున్నారు. రాజంపేట ఆర్డీఓ మనోహర్ రావు ఆధ్వర్యంలో రాజంపేట తహశీల్దారు ఇంబనాథన్, ఓబులవారిపల్లె తహశీల్దారు శేషగిరిరావులు మదనపల్లె, నిమ్మనపల్లె రికార్డులను పరిశీలిస్తున్నారు. మదనపల్లె హెచ్ఎస్ఎస్ 1 అధికారి రాఘువేంద్ర ఆధవర్యంలో పీలేరు తహశీల్దారు మహబూబ్ బాష, గాలివీడు తహశీల్దారు శ్రీనివాసులు లు పీలేరు, గాలివీడు మండలాలకు చెందిన రికార్డులను పరిశీలిస్తున్నారు. హెచ్ఎస్ఎస్ 3 పీలేరుకు చెందిన అధికారి రమా ఆధ్వర్యంలో కోడూరు తహశీల్దారు శివరాముడు, రామాపురం తహశీల్దారు శ్రీనివాసులు లు రామసముద్రం, పెద్దమండ్యం మండలాల రికార్డులను పరిశీలిస్తున్నారు. రాంజంపేటకు చెందిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో వీరబల్లి తహశీల్దారు శ్రీనివాసులు, చిన్నమండ్యం తహశీల్దారు ఆనంద్ కుమార్‌లు పీటియం, బి.కొత్తకోట మండలాల రికార్డులను పరిశీలిస్తున్నారు. ఏయే రికార్డులు తారుమారయ్యాయి, ఏ రికార్డులు కాలిపోయాయి సంబంధిత పూర్తి స్థాయి నివేదిక ను బుధవారం సాయంత్రానికి డిఆర్వో సత్యనారాయణ జిల్లా కలెక్టర్ కు ఇచ్చే అవకాశాలు కనబడు తున్నాయి.



### సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది ఫోన్ లు స్వాధీనం

సబ్ కలెక్టర్ కార్యాలయం లో పై స్థాయి నుంచి కిందిస్థాయి వరకు 38 మంది సిబ్బంది పని చేస్తున్నారు. ఆదివారం రాత్రి జరిగిన ఘటన తో సోమవారం ఉదయమే సిబ్బంది కి చెందిన మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కనీసం భోజనం కూడా ఏర్పాటు చేయకుండా విచారణ చేపట్టడంతో వాళ్లు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సోమవారం సాయంత్రానికి భోజనాలు తెప్పించడంతో కాస్త ఉపశమనం కలిగిన మొబైల్ ఫోన్లను తిరిగి ఇవ్వకపోవడం తో కుటుంబలో ఏ కష్టమొచ్చినా తెలుసుకునే వెసులుబాటు లేకుండా పోయింది. దూర ప్రాంతాల్లో చదువుకున్న తమ పిల్లలకు ఏదైనా సమస్య వచ్చినా, ఇబ్బంది జరిగినా తెలుసుకునేందుకు వీలు లేకపోవడం తో 38 మంది కార్యాలయ సిబ్బంది తీవ్రంగా మదనపడుతున్నారు. తమ మొబైల్స్ తీసుకుని రెండు రోజులౌతోందని ఇప్పటికైనా ఇవ్వాలని వారు కోరుతున్నారు.





# ఖైదీల అస్వస్థతకు బీసీజీ టీకా కారణం కాదు

## డిప్యూటీ డి.ఎమ్.ఎచ్.ఓ డా రమేష్ బాబు వివరణ



మదనపల్లె, మేజర్‌న్యూస్ : టీకా వికటించి ఖైదీలకు అస్వస్థత అని నేటి దినపత్రిక సూర్యలో వచ్చిన వార్తకు స్పందన లభించింది. ఈ విషయాన్ని విచారించడానికి మదనపల్లి డిప్యూటీ డి.ఎమ్.ఎచ్.ఓ డా రమేష్ బాబు, సైకియాట్రిక్ డాక్టర్ టి.రాధిక,పట్టణ ఆరోగ్య కేంద్రం దొంతివీధి డాక్టర్ సాల్మన్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు, సబ్ జైల్ నందు విచారణ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ డి.ఎమ్.ఎచ్.ఓ డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ టీకా వేసుకోవడం వలన సబ్ జైల్ నందు ఎవ్వరు కూడా అస్వస్థతకు గురి కాలేదని,ఈ టీకా వేసుకోవడం వలన అతి కొద్దిమందికి మాత్రమే ఒక వారం తర్వాత జ్వరం వచ్చే అవకాశం ఉంటుందని,ఇతర సైడ్ ఎఫెక్టులు ఏమిఉండవని,వాక్సిన్ వేసుకొన్న మూడు వారాల తర్వాత అనపగింజ అంత పుండులాగా ఏర్పడి,అది మాని మచ్చలాగా ఉంటుందని తెలిపారు.సబ్ జైల్ నందు ఖైదీలకు శనివారం టీకా వేయడం జరిగిందని,ఆరోజు రాత్రి వారు సిప్రో - ఫ్లాక్సిన్ అనే యాంటీబయాటిక్ వేసుకోవడం వలన శరీరంలో దద్దుర్లు వచ్చాయని,వెంటనే జైల్ అదికారులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స ఇప్పించడం వలన దద్దుర్లు తగ్గి బాగా ఉన్నాడని తెలియజేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు వివరణాత్మక రిపోర్టులను పంపడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరిండెంట్ మరియు టిబి విభాగం సిబ్బంది ప్రభాకర్,వనజ కుమారి,ఆరోగ్య కార్యకర్త సుభాషిణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# అక్రమాలు దోపిడిలు చేసిన వైసిపి

మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీలో ప్రస్తుత ప్రభుత్వం గతములో జరిగిన అవినీతి గురించి లేవనెత్తితే సమాధానం చెప్పే ధైర్యం లేక పారిపోయే దానికి దారులు వెతుకుంటూ, ఢిల్లీకి వెళ్లి ధర్నా చేసే పరిస్థితికి వైస్సార్సీపీ పార్టీ నాయకులు వచ్చారు అన్నారు, మూడు రోజుల క్రితం వినుకొండకు చెందిన ఇద్దరు వైస్సార్సీపీకి చెందిన నాయకుల మధ్య గంజాయి గురించి జరిగిన హత్యను అడ్డం పెట్టుకొని, తెలుగుదేశం పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడుతోందని, రాష్ట్రములో శాంతి భద్రతలు దెబ్బ తిన్నాయని గవర్నర్ కు వినతి పత్రం ఇవ్వడం, ఢిల్లీకి వెళ్లి మరి ధర్నా చెయ్యాలని అనుకుంటున్న ఈయన రాజశేఖర్ రెడ్డి సొంత తమ్ముడు, జగన్ సొంత బాబాయి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య జరిగి నేటికీ 6 సవంత్సరాలు కావస్తున్నా ఒక్కసారైనా నోరు విప్పాడా అని ప్రశ్నించారు, అధికారంలో వున్నప్పుడు విచ్చల విడిగా భూ కబ్జాలు చేసి, నానరకం ఎరువులు తయారు చేసి రైతులను మోసం చేసి, ఇసుకను మరియు సహజ వనరులను అడ్డంగా వైస్సార్సీపీ నాయకులు దోచేసిన, తెలుగుదేశం పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టించి, కమలాపురం నియోజకవర్గ అబివృద్ధిని, ప్రజలను గాలికి వదిలేసి నిన్నట్టి రోజున ప్రెస్ మీట్ పెట్టి, నేడు ఏదో జరిగిపోతాందని నీతులు చెప్తున్న కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, మీరు ఎంత మొత్తుకున్నా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు, ఈ కార్యక్రమములో కాపు నాయకుడు దాది రామయ్య, గండి నారాయణ, పుత్తా ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఎల్లారెడ్డి, చెన్నారెడ్డి లు పాల్గొన్నారు..

# ఎస్టి బీసీ కాలనీలో సిమెంటు రోడ్లు నిర్మాణానికి ప్రతిపాదన

## పంచాయతి రాజ్ డిఇ పరిశీలన



రాజుపాళెం, మేజర్‌న్యూస్: టంగుటూరు గ్రామంలోని ఎస్టి బీసీ కాలనీలో గుంతల మాయగా ఉన్న దారుల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తామని ప్రొద్దుటూరు పంచాయతీ రాజ్ డిఇ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు మంగళవారం ఎస్టీ బీసీ కాలనీలో పర్యటించి రోడ్ల స్థితిగతులను పరిశీలించారు ప్రొద్దుటూరు నియోజకవర్గం అభివృద్ధికి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు కడప కలెక్టరేట్లో సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ సమస్యలపై వినీతిపత్రం అందించారు ఈ మేరకు పంచాయతిరాజ్ డిఇ కాలనీలో పర్యటించారు ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారుచేసి ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు.

సూర్య
www.SURYAA.com
గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను
కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు.
అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468, 8897594213

# రాష్ట్రస్థాయి వర్క్ షాప్‌ను విజయవంతం చేద్దాం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : రేపు,ఎల్లుండి అనగా రెండు రోజులుపాటు తంబళ్లపల్లి నియోజకవర్గం హార్సిలీహిల్స్ నందు జరుగనున్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్రస్థాయి వర్క్ షాప్ ను విజయవంతం చేద్దామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ళ సుబ్బారాయుడు తెలిపారు. మంగళ వారం స్థానిక సంతగేటు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ళ సుబ్బారాయుడు మాట్లాడుతూ గత సమ్మె కాలం సందర్భంగా 1000 రూపాయలు కానుక, 17 రోజుల సమ్మెకాలం జీతం, ఇంజనీరింగ్ కార్మికులకు పారిశుధ్య కార్మికులతోపాటు సమానంగా జీతభత్యాలు చెల్లించాలని కోరారు. పార్కులలో పనిచేసే కార్మికు లకు జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం జీతాలు,కోవిడులో నియమించిన కార్మికులకు ఉద్యోగ భద్రత ఆప్కాస్‌లో చేర్చి మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా జీతాలు చెల్లించాలని కోరారు.మున్సిపల్ ఉద్యోగులకు సంబంధించిన సరెండర్ లీవ్స్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి సమానపనికి సమాన వేతనం ఇవ్వా లని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేష్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, నాగరాజు, పృథ్విరాజ్, నరసింహులు, శేఖర పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంపై విచారణ జరపాలి



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ మదనపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం లో జరిగిన అగ్ని ప్రమాదంపై న్యాయ విచారణ జరి పించాలని, అందులో ఎవరైనా దోషులని తెలితే వారిని కఠి నంగా శిక్షించాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆర్‌సిపి చింతకొమ్మదిన్నె మండల కార్యదర్శి మడగలం ప్రసాద్ కోరారు. ఇందిరానగర్ నందు నగర కమిటీ సభ్యుడు విజయ్ కుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడుతూ జరిగిన ప్రమాద తీరుతెన్నులును గమనిస్తే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లేకపోవడం, సీసీ కెమెరాలు పనిచేయక పోవడం, గతంలో పనిచేసిన అధికారులు అంతక ముందు వరకు అక్కడ ఉండటం గటనా స్థలంలో అగ్గిపుల్లలు దర్శనమివ్వటం కుట్రపూరితమనే అను మానాలు స్పష్టంగా కనబడుతున్నాయని అన్నారు.ప్రభుత్వ కార్యాలయాలకు రక్షణ లేకపోతే, నేడు జరిగిన సంఘటన రేపు కలెక్టరేట్, రాష్ట్ర సచివాల యాలలలో జరగవని ఏమన్నా గ్యారెంటీ ఉన్నాయా అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో కట్టు దిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు విద్యుత్తు, సీసీ కెమెరాలను, భద్రతా సిబ్బందిని పర్యవేక్షిం చాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

# సకాలంలో ఆరోగ్య సేవలను అందించాలి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ గర్భవతులకు బాలింతలకు యుక్త వయసు అమ్మాయిలకు సరైన సమ యానికి ఆరోగ్య సేవలను అందిం చి వారిలో రక్త హీనత లేకుండా చూడాలని మంగళవారం స్థానిక మండలంలోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సోముల వారి పల్లె సుబ్బారావు కొట్టాల నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో డిపీయం ఓ డాక్టర్ శశిభూషణ్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా గణాంకాధికారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఆర్థిక పరమైన అంశాలను గర్భిణీలకు తెలుపాలని ఆశా అంగన్వాడీ ఆరోగ్య కార్య కర్తల రికార్డులు అన్ని ఒకే విధంగా ఉండాలని అన్ని వివరాలు ఆన్లైన్‌లో పొందు పరచాలని సిబ్బందికి తెలిపారు. డిపీయం నారాయణ డీపీహెచ్ఎన్ఓ అరుణ ఏయస్ఓ హరి కలసి గర్భవతుల బాలింతల కౌమర బాలికల వివరా లను రికార్డులను పరిశీలించి సలహా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ కృష్ణమ్మ సూపర్ వైజర్స్ బిఏ వరప్రసాద్, చంద్రకళ అంగన్వాడీ సూపర్ వైజర్ కళావతి సీహెచ్ఓ శిరీష గౌతమి గంగ తులసి నీనా ఏ యన్ యమ్ ఉమారాణి సుజాత గాయత్రి అరుణ దీప్తి హెల్త్ అసిస్టెంట్ సుబ్బయ్య శీను డిఈఓ ప్రసన్న ఆశా కార్యకర్తలు వర లక్ష్మి భాగ్యమ్మ శివజ్యోతి శ్రీదేవి అనురాధ అంగన్వాడీ టీచర్స్ హెప్సిబా ఇందిరా అంజనమ్మ గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

# లింగాల హైదరాబాద్ డాక్టర్ల బృందంచే సామాజిక సర్వే



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని వైద్యాధి కారుల బృందం హైదరాబాద్ నుండి డా. అశ్వయుజ - జూని యర్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యం లో లింగాల మండలంలోని చిన్న కుడాల రామనూతలపల్లి గ్రామా ల్లో ఒక్కో గ్రామంలో 15 కుటుంబాలు చొప్పున మొత్తం 30 కుటుంబాలను సందర్శించి ఆ గృహం లోని ప్రతి సభ్యునికి రక్త పరీక్ష చేసి ఎంత స్థాయిలో షుగర్, ప్రొటీన్, న్యూట్రిషన్, విటమిన్, గ్లూకోజ్ విలువలు ఉన్నాయి అనే వివరాలను తెలియజేస్తారు. వీరి ఎత్తు, బరువులను కొలిచి తగిన ఆరోగ్య సలహాలు, సూచనలు చేస్తారు. వీరు వండిన ఆహార పదార్థాలను సేకరించి వాటిలో పోషక విలువలు ఎంత వరకు వున్నాయి అనే పరీక్ష కొరకు ఫుడ్ శాంపుల్ తీసుకుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య స్థితిగతులను అధ్యయనం చేయడానికి ఆహారంలో పోషక విలువల గురించి గుర్తించేందుకు ఉద్దేశించి ఈ సర్వే చేపదుతున్నారు. మొత్తం 16 మంది సభ్యులు రెండు బృం దాలుగా ఏర్పడి ఈ సామాజిక సర్వే చేపదుతున్నారు. కార్యక్రమంలో లింగాల పీహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్ దినకర్, ఆదేశాల మేరకు ఈ కార్య క్రమంలో సిహెఓ కే.శివరామ్, పిహెన్ కే.కుసుమ కుమారి, సూపర్‌వైజర్ హసియాబేగం, ఏఎమ్ఎమ్ నాగేశ్వరమ్మ, రేవతి, ఆశా కార్యకర్తలు సౌభాగ్యమ్మ, రమాదేవి, చంద్రకళావతి పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీల పరిశీలన



ఖాజీపేట మేజర్ న్యూస్ మం డల కేంద్రమైన ఖాజీపేట లోని తహసిల్దార్ కార్యాలయం ఆవర ణం లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరిగిన పను లపై సోషల్ ఆడిట్ అధికారులు మంగళవారం రోజున తనిఖీలు నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కడప డ్వామా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరత్నమ్మ హాజరయ్యారు అనంతరం ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వందరోజులు పని దినాలను లబ్దిదారులకు అందించారన్న విషయాన్ని పరిశీలించారు మస్టర్‌లు ఎంబుక్‌ల వివరాలపై వారు ఆరా తీశా రు జాబ్ కార్డులు కులగనన జాబ్ కార్డులు డిమాండ్లు రసీదులు ఉపాధి హామీ పనుల సంతకాలు వేలిముద్రలు పలు అంశాలపై సంబంధిత అధికా రులను అడిగి తెలుసుకున్నారు నాగసాని పల్లె గ్రామంలో చేపట్టిన పనుల్లో భాగంగా నాటిన మొక్కలను రోడ్డు విస్తరణకు తొలగించడం ఏమిటన్నారు లబ్దిదారులకు డిమాండ్లు ఇచ్చి రసీదులు ఇవ్వక పోవడాన్ని పరిశీలించి వారికి అందించాల న్నారు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పథకానికి ముఖ్యమైన వార న్నారు సోషల్ ఆడిట్ జరిగేంతవరకు సంతకాలు వేలిముద్రలు తీసు కోవాలన్న విషయం పైవారు మండిపడ్డారు. ప్రతి సమావేశంలో ఇలాంటివి పునరావృతం అవుతున్నాయని తదుపరి మళ్లీ ఇలాంటివి పునరావృతం అయితే అటువంటి వారిపైన తప్పకుండా చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు బి.కొత్త పల్లి కుమ్మరకొట్టాలు గ్రామ ప్రజలకు జాబ్ కార్డులు లేకపోవడంతో అధికా రులపై మండిపడ్డారు వారికి వందరోజులు పని దినాలు కల్పించాలని ఆదేశిం చారు పనులు తక్కువగా ఉన్నట్లయితే పనులను వెతికి ఉపాధి కల్పించాలని వారిని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీడీ ప్రసాద్ జుబేదా ఎస్ఆర్పి కన్నా రెడ్డి మధుబాబు ఖాజీపేట ఎంపీడీఓ రమణ ఉపాధి ఏ.పి.ఓ చంద్రశేఖర్ ఖాజీపేట మండల సిఐ రామానుజులు వారి సిబ్బంది ఏఎస్ఐ నాగరాజు చిన్న సుబ్బయ్య వీరారెడ్డి ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి మండల అధికారులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు : సిఐ

ప్రొదటూరు (క్రైమ్). కొంతకాలంగా మందుబాబులు ఎక్కడపడితే అక్కడ మద్యం సేవిస్తూ బాటిల్లను పగలగొట్టుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. దీనికి తోడు కడపలో ఓ వ్యక్తినీ మద్యం బాటిల్తో పొడిచి చంపడంతో పోలీసులు సీరియస్ అయ్యారు. ఈ నేపథ్యంలో పోలీసులు మందు బాబులపై సీరియస్ అయ్యారు. దీంతో చర్యలను సురుచేశారు. మంగళ వారం 1 టౌన్ సి.ఐ. శ్రీకాంత్ యాదవ్ తమ సిబ్బందితో రామేశ్వరం రోడ్డులో స్వచ్ఛ కార్య క్రమాన్ని చేపట్టారు. ఐతే బుస్సెట్టి కళ్యాణ మండపం సమీపంలో మందు బాబులు తాగి పడేసిన భాటిల్లు ప్లాస్టిక్ కవర్లు తదితర చెత్తను మునిసిపాలిటీ సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ బహి రంగ ప్రదేశాల్లో మద్యంసేవిస్తే చర్యలు తప్పవని మందుబాబులను హెచ్చరించారు.

# వరద నీటితో కేసీ కెనాల్ చెరువులను నింపండి

## జిల్లా కలెక్టర్, కేసీ కెనాల్ అధికారులకు రెడ్యం విజ్ఞప్తి



ఖాజీపేట మేజర్ న్యూస్ రాజోలి అనకట్టు వద్ద 1200 క్యూసెక్కుల నీరు ఉన్నందున తక్ష ణం పూర్తి స్థాయిలో నీటిని వదిలి వైఎస్సార్ జిల్లా లోని కేసీ కెనాల్ కింద ఉన్న అన్ని చెరువులకు నీటి ని నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని తద్వారా వ్యవసాయ మోటార్లలో నీటిమట్టం పెరుగుతుందని వైసిపీ నేత, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి కలెక్టర్‌తో పాటు కేసీ కెనాల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఖాజీపేట మండలం దుంపలగట్టు గ్రామంలోని ఆయన స్వగృహంలో మంగళవారం రోజున రెడ్యం విలేకరుల తో మాట్లాడుతూ.. శ్రీశైలం జలాశయానికి దాదాపు ఇన్ఫ్లో 1, 49,647 క్యూసెక్కులు ఉన్నందున త్వరతగతిన శ్రీశైలం నిండే ఆస్కారం ఉన్నందున వర్షపునీటి ఆధారంగా పరివార్లు పోసుకొనే వీలు కల్పించాలని కోరారు. ఎగువ ప్రాంతాలలో వర్షాలు కురిసిన కారణంగా రాజోలి ఆనకట్ట వద్ద నీటి నిలువలు ఉన్నందున చెరువులను అన్నింటినీ నింపడంతో పాటు అన్ని కాలువ లకు నీరు వదలడంతో బోర్లలో నీటిమట్టం పెరుగుతుందని, ముందు గా నారుమళ్లు పోసుకొనే వీలు ఉన్నందున సకాలంలో రైతాంగం పైర్లు పెట్టుకునే వీలు ఉంటుందని రెడ్యం వివరిస్తూ.. తక్షణం నీటి విడుదలకు చర్యలు తీసు కోవాలని కలెక్టర్‌తో పాటు కేసి కెనాల్ అధికారులకు రెడ్యం విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో వైసీపీ మండల నేతలు రెడ్యం నాగేశ్వర్ రెడ్డి, ఇండ్ల వెంకట రెడ్డి, మున్నెల్లి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# ఏపీ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించిన కేంద్రం

## అంగళ్లు గ్రామకమిటీ అధ్యక్షులు ఎన్.బాలకృష్ణ రెడ్డి



కురబలకోట,మేజర్ న్యూస్ : కేంద్ర బడ్జెట్-2024లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయించడం హర్షణీయమని తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకులు,అంగళ్లు గ్రామ కమిటీ అధ్య క్షులు ఎన్.బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. తంబళ్లపల్లి టిడిపి ఇంఛార్జ్ జయ చంద్రా రెడ్డి ఆదేశాలు మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కేంద్ర బడ్జెట్లో ఏపీ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్య కల్పించిందన్నారు. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు,రాష్ట్ర జీవనాడి పోలవరం పూర్తికి అధిక నిధులు,రాయలసీమ ప్రకాశం ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, పారిశ్రా మికాభివృద్ధికి హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాల అభివృద్ధి విశాఖ - చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి,హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు, నీరు, విద్యుత్, రైల్వే,రోడ్ల ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు విభజన చట్టంలో ఉన్న హామీల అమలు ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక ప్రాజెక్టులు రావడం వెనుక సీఎం చంద్రబాబు పాత్ర ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ కార్యదర్శి పూస మోహన్ రెడ్డి,చింతమాకులపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు గంగిరెడ్డి,బిజెపి మోర్చా కిసాన్ కార్యనిర్వాహణ కార్యదర్శి రాజారెడ్డి,రాజోళ్ల వెంకటేష్,ఎమ్.ఆనంద,నాగరాజు,గంగాధర పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుని నియామకంపై నిర్లక్ష్యం



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంలో ఉన్న ఏకైక ఉర్దూ పాఠశాలలో నాలుగు సంవ త్స రాల నుండి ఉర్దూ ఉపాధ్యాయులు లేక విద్యార్థుల భవిష్యత్తు ఆగ్యమైన గోచరం గా అవుతోందని ఈరోజు ముస్లిం సంక్షేమ సంఘ నాయకులు గాడి ఇంతియాజ్ అహ్మద్, షేక్ షబ్బీర్ భాష, షేక్ మహబూబ్ బాషా, సిపిఐ జిల్లా కార్యదర్శి పందికాళ్ల మణి మరియు విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఎంఈఓ ఇన్చార్జి ఎమ్ఆర్వో కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ సేవకుడు గాడి ఇంతియాజ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉర్దూ ఉపాధ్యాయు లను నియమించి వారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడుతారని ఆశిస్తున్నాము. అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పందికాళ్ళ మణి, ముస్లిం సంఘ నాయకులు మౌలానా జవహర్ అలీ కాశ్మీ, హాఫీస్ అద్నాన్, అష్పాక్, మాహీర్, యాసీన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కార్మిక సమస్యలపై శాసనసభలో చర్చలు జరిపాలి

### ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి తిరుమల డిమాండ్



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఐదురోజులపాటు జరుగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో కార్మిక సమస్యలు చర్చలు జరిపి,సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని,కనీస వేతనం రూ. 26 వేలు ఇచ్చేవిధంగా జీవోలు విడుదల చేయాలని ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల డిమాండ్ చేశారు. ఆ మేరకు మంగళవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుమల మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం కార్మిక సమస్యలు పరిష్కారం చేయకుండా ఐదు సంవత్సరాలపాటు అలసత్వం వహించిందన్నారు.కనీస వేతనంర ఉద్యోగ భద్రత,కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మిక వర్గాన్ని మోసం చేశారని ఆరోపించారు.నేడు అధికారంలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం ఐదురోజుల పాటు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో మొదటి రోజు,రెండవ రోజు కార్మిక సమస్యలపై చర్చజరపలేదంటే కూటమి ప్రభుత్వం కార్మిక వర్గం పట్ల చిత్తశుద్ధి కార్మిక వర్గం అంతా గమనిస్తున్నారన్నారు. మూడవ రోజు అసెంబ్లీలో సమస్యలపై మాట్లాడాలని, స్కీం కార్మికులకు రాజకీయ వేదింపులు తగదని తెలిపారు. అంగన్వాడీ,ఆశా,మున్సిపల్ వర్కర్స్,ఇతర చిరు ఉద్యోగుల చేపట్టిన సమ్మె కాలపు హామీలు అమలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు దేవా, ముబారక్, రెడ్డప్ప, వీరాంజనేయులు, రాము, క్రిష్ణప్ప,రాజు,చంద్ర,కృష్ణప్ప,మల్లి,నరసమ్మ,రాధా,చిన్న రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదం



వీరబల్లి మేజర్‌న్యూస్: హెల్మెట్ లేని ప్రయాణం చాలా ప్రమాదమని తెలిసినా కూడా చాలామంది బైకులపై అధిక స్పీడ్ వెళ్తూ హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తూ ఉంటారు. ప్రమాదమని తెలిసిన కూడా ధరించలేని పరిస్థితి నేటి ప్రస్తుత రోజుల్లో ఏర్పడింది. ముఖ్యంగా యువత హెల్మెట్ ధరించకుండా అది స్పీడ్ తో వెళ్తూ తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. హెల్మెట్ ప్రయాణం సురక్షితమని పోలీసులు పదేపదే చెప్పినా కూడా వినని వైనం, హెల్మెట్ ధరిస్తే తలపై 100 కేజీల బరువు ఉన్న ఫీలింగ్ తో నేటి యువత హెల్మెట్ ధరించకుండా బైకులపై ప్రయాణాలు చేస్తున్నారు. చాలామంది హెల్మెట్ ధరించాలంటే ఏదో భారం మోపినట్లు ఫీల్ అవుతూ నియంతృత్వ ధోరణి వ్యవహరిస్తుంటారు. ప్రస్తుతం హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయకూడదని ప్రభుత్వాలకు పోలీసులకు, హెల్మెట్లపై హైకోర్టు సీరియస్, రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసులకు ఆదేశాలు హెల్మెట్ల తప్పనిసరి చేస్తూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ట్రాఫిక్ పోలీసులు, వెహికల్ చెకింగ్ అధికారులు.. బాడీ కెమెరాస్ ధరించే విధంగా చర్యలు తీసుకొని ఉన్నారు. హెల్మెట్లు ధరించకపోవడం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఏపీ న్యాయ సేవాధికార సంస్థకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది,మోటర్ వాహనాల చట్ట నిబంధనలను తెలియజేస్తూ,హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తున్న దృశ్యం ఆదేశాలు ఇవ్వడంతో పోలీసులు హెల్మెట్ లేని ప్రయాణికులపై నిఘా ఆదేశాలు ఇవ్వడంతో పోలీసులు హెల్మెట్ లేని ప్రయాణికుల పై నిఘా పెట్టనున్నారు.

# సమస్యల పరిష్కారానికి సచివాలయ సిబ్బంది చొరవ చూపాలి

### జిల్లా పరిషత్ సీఈఓ పి.గ్లోరియా సూచనలు




మదనపల్లెటౌన్,మేజర్‌న్యూస్ : సమస్యల పరిష్కారానికి సచివాలయ సిబ్బంది చొరవ చూపాలని జిల్లా పరిషత్ సీఈఓ పి.గ్లోరియా సూచించారు. మంగళవారం మదనపల్లి మండలం,తట్టివారిపల్లె గ్రామ సచివాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండెన్స్,మూవ్మెంట్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సచివాలయం పంచాయతీ కార్యదర్శి వెంకటరమణతో త్రాగునీరు,పారిశుద్ధ్య కార్యక్రమాలు గురించి,ఇంజనీరింగ్ అసిస్టెంటుతో త్రాగునీటి పరీక్షలు,ఓహెచ్ఎస్ఆర్ క్లీనింగ్ తదితర అంశాలపై ఆరా తీశారు. సచివాలయం సిబ్బందితో సమయపాలన,సర్వీసెస్ గురించి అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఈఓ పి.గ్లోరియా మాట్లాడుతూ ప్రజలకు సచివాలయ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని, తద్వారా వారి సమస్యల పరిష్కరించాలని కోరారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహించరాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాను ప్రసాద్,ఏఓ రెడ్డెమ్మ,సీనియర్ సహాయకులు శ్రీధర్, జూనియర్ సహాయకులు రూపనాథ్ పాల్గొన్నారు.

# రైల్లో నుంచి కిందబడ్డ బాలుడు

### 108 ద్వారా కడప రిమ్స్‌కు తరలింపు



కమలాపురం మేజర్ న్యూస్ : ప్యాసింజర్ రైల్లో ప్రయాణిస్తున్న బాలుడు కింద పడి తీవ్ర గాయాలయ్యాయి, ప్రయాణుకుల వివరాల మేరకు ప్యాసింజర్ ట్రైన్ లో ప్రయాణిస్తున్న బాలుడు హస్సేన్ ప్రమాదశాత్తు వల్లూరు మండల పరిధిలోని తప్పెట్ల గ్రామం వద్ద కింద పడ్డాడు, గాయపడ్డ బాలుడు కమలాపురం ప్రభుత్వ ప్రాథమిక హాస్పిటల్ లో చికిత్స అందించి 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్కు తరలించారు.

# దివ్యశ్రీకి వైవీయూ డాక్టరేట్



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర శాఖ పరిశోధకులు వై వి దివ్యశ్రీ కి వైవీయూ డాక్టరేట్ ప్రదానం చేసింది. కెమిస్ట్రీ ప్రొఫెసర్ ఎన్సీ గంగిరెడ్డి పర్యవేక్షణలో " ఇటానియం బేస్డ్ నానో క్యాటలిస్ట్ డే డిగ్రేడేషన్ హైడ్రోజన్ ప్రొడక్షన్ అండ్ ఆర్గానిక్ ట్రాన్స్ఫర్మేషన్ " అనే అశంపై ఆమె చేసిన పరిశోధనకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నిర్వహణాధికారి ప్రొఫెసర్ ఈశ్వర్ రెడ్డి తెలిపారు. దివ్యశ్రీ రాసిన పరిశోధన వ్యాసాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. జాతీయ సదస్సులో పరిశోధన పత్రాలు సమర్పించారు. దివ్యశ్రీ డాక్టర్ అందుకున్న సందర్భంగా వై వి యు ఉపకులపతి ఆచార్య కె కృష్ణారెడ్డి , రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథరెడ్డి, రసాయన శాస్త్ర శాఖ అధ్యాపకులు విద్యార్థులు స్కాలర్లు అభినందించారు. పరిశోధకురాలు తల్లిదండ్రులు శ్రావణి( విశ్రాంత ఐసిడిఎస్ సూపర్వైజర్) వై తిరుపాల్( టీచర్), భర్త సగల సుబ్బరాయుడు వార్డు డెవలప్మెంట్ సెక్రటరీ ప్రశంసించారు. ఈమె ప్రొద్దుటూరులోని వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీగా సచివాలయంలో పనిచేస్తున్నారు

# సర్వేంద్రియానం నయనం ప్రదానం

### చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు ఉచిత కంటి పరీక్షలు




మదనపల్లె, మేజర్‌న్యూస్ : పట్టణంలోని దేవత నగర్ నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు మహాకార్య ఫౌండేషన్ సహకారంతో డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ కంటి వైద్యులు సందర్శించారు. మంగళవారం డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్స్ వైద్యులు ఆనంద నిలయంలోని వృద్ధులకు మరియు ముత్తు ఆంగ్ల మాధ్యమ విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అలాగే భవిష్యత్తులోను చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థ చిన్నారులకు మరియు ఆనంద వృధాశ్రమ వృద్ధులకు ఉచితంగా కంటి పరీక్షలు మరియు కంటి వైద్య సదుపాయలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ విద్యార్థులకు,వృద్ధులకు ఉచిత కంటి పరీక్ష నిర్వహించిన డాక్టర్ అగర్వాల్ కంటి వైద్య నిపుణులను,సహకారం అందించిన మహాకార్య ఫౌండేషన్ నిర్వాహకులు పూర్ణిమకు జ్ఞాపికలు అందించి,శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్,కోశాధికారి పట్నం గిరిజమ్మాల్,సంస్థ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ బాబు,జనరల్ సెక్రెటరీ ఏ.కవిత రాణి,ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయులు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది, చిన్నారులు, వృద్ధులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత ప్రాథమిక పాఠశాలల్లో గణనీయంగా తగ్గనున్న విద్యార్థుల సంఖ్య




కలసపాడు మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ప్రాథమిక విద్యా విధానాల్లో ఒకటి రెండు మూడు తరగతులను మాత్రమే ప్రాథమిక పాఠశాలకు కేటాయించి నాలుగు ఐదు తరగతులను ఉన్నత పాఠశాలలో కలపడంతో జీవో నెంబర్ 117లో ను వెంటనే రద్దు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు డిమాండ్ చేశారు మంగళవారం కలసపాడు మండల కేంద్రంలోని ఎం ఆర్ సి కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో బాల జోజి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల పాఠశాలల నిర్వీర్యం కోసమే జీవో నెంబర్117 ను రద్దుచేసి యధావిధిగా ఒకటి నుండి 5వ తరగతి వరకు పాఠశాలను కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఒకటి నుండి మూడు వరకు ఉండటంవల్ల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటం గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు బంధువులు ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని ఈ విధానంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ప్రభుత్వ పాఠశాలలను ఒకటి నుండి ఐదు తరగతుల వరకు ఎస్సీ, ఎస్టీ ఉప కులాల కాలనీలలో పాత విధానాన్ని అమలుపరచాలని గ్రామీణ ప్రాంతాల ప్రజలు కోరుతున్న విషయం పై ఏ పి టి ఎఫ్ 257 సంఘ నాయకులు ప్రభుత్వ విధానాన్ని ప్రజా ఆమోదయోగ్యంగా చట్టాలను సవరించాలని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రాథమిక ప్రాథమిక విద్యా వ్యవస్థ పూర్తిగా బలోపేతం కావడానికి పాత విధానాన్ని అమలు చేసి గ్రామీణ ప్రాంత ప్రజల మనోభావాలు దెబ్బ తినకుండా వారి పిల్లలను విద్యావంతులు చేసుకునేందుకు ప్రభుత్వం పునరాలోచించి ఒకటి నుండి ఐదు తరగతులవరకు ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఏ పి టి ఎఫ్ జిల్లా నాయకులు గడికోట బాలఓబయ్య, కిరణ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్ రావు,వెంకట సుబ్బయ్య, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.